నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం 23 సెప్టెంబర్ 2025
వైఎస్ఆర్ కడప
పేజీలు - 08






# ఎమ్మెల్యేపై భగ్గుమన్న అసమ్మతి



- కడప ఎమ్మెల్యే మాధవీ, ఆమె భర్త పార్టీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డిపై తీవ్ర అసంతృప్తి
- వైసీపీ నుంచి వచ్చిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆగ్రహం
- టీడీపీ సీనియర్లను ఆర్థికంగా, రాజకీయంగా అణగదొక్కుతున్నారు
- మంచి బుద్ధి ప్రసాదించాలని దేవునికడపలో ప్రత్యేక పూజలు
- నగరంలో వాహనాల ర్యాలీ..
- పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ నేత పుత్తా నరసింహారెడ్డితో భేటీ
- ఎమ్మెల్యే మాధవీ, శ్రీనివాసరెడ్డిపై ఫిర్యాదు..
- అధిష్టానానికి వివరించాలని పుత్తాకు వినతి
- అధినేత చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు పరిస్థితి తెలియపరుస్తానని పుత్తా హామీ

కడప - మేజర్‌న్యూస్

కడప నియోజక వర్గ ఎమ్మెల్యే ఆర్.మాధవీరెడ్డి, ఆమె భర్త జిల్లా టీడీపీ అధ్యక్షుడు, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి (వాసు)పై తెలుగుతమ్ముళ్ళు తిరుగుబాటు చేశారు. నిన్నటి వరకు తెరవెనుక రగులుతూ వచ్చిన అసమ్మతి ఒక్కసారిగా భగ్గుమంది. నిజమైన టీడీపీ కార్యకర్తలను విస్మరించి వైసీపీ నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపిస్తూ అసమ్మతి నేతలు రోడ్డెక్కారు. ఎమ్మెల్యేకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ సోమవారం దేవుని కడపలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నగరంలో వాహన ర్యాలీ నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డితో సమావేశమై పరిస్థితిని వివరించారు. కడప నియోజక వర్గ పరిస్థితిని అధిష్టానం దృష్టికి తీసుకుపోవాలని కోరారు. కాగా, ఇంటలిజెన్స్‌తో పాటు పార్టీ నిఘా సంస్థలు ఇప్పటికే కడపలో చోటుచేసుకున్న విభేదాల గురించి నివేదిక పంపినట్లు సమాచారం.

గత కొద్ది రోజులుగా కడప నియోజక వర్గ టీడీపీలో అసమ్మతి రాజుకుంటోంది. ఎమ్మెల్యే మాధవీరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలను విస్మరించి వైసీపీ నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆపార్టీ నేతలు మండిపడుతున్నారు. పలు సందర్భాల్లో అసమ్మతి గళం విప్పారు. గత ఎన్నికల్లో వైసీపీకి పని చేసిన వారే తిరిగి టీడీపీలో చేరి చక్రం తిప్పుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. టీడీపీ అభ్యర్థి విజయానికి కృషి చేసిన వారిని ఉద్దేశ్యపూర్వకంగానే పక్కనపెడుతున్నారని విమర్శలున్నాయి. అందుకే చాలా మంది టీడీపీ నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరమై మౌనంగా ఉన్నారని మిగతా 2పేజీలో

## అధిష్టానం దృష్టికి తీసుకెళ్తా.. : పుత్తా

## వైభవంగా ప్రారంభమైన రెండో మైసూరు దసరా



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: దసరా ఉత్సవాలను నిర్వహించడంలో రెండో మైసూరుగా ఖ్యాతిగడించిన పుత్తడిపురం ప్రొద్దుటూరులో దసరా ఉత్సవాలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గత ఏడాది కంటే అత్యంత వైభవంగా ఈ వేడుకలను నిర్వహించేందుకు ఉత్సవ కమిటీల వారు శ్రీకారం చుట్టారు. ఉత్సవ కమిటీ వారు దసరా వేడుకల్లో భాగంగా ఉదయం అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కలశాలతో గ్రామోత్సవం నిర్వహించారు. 102 మంది ఆర్యవైశ్య సుహాసినులు అగస్త్యేశ్వర స్వామి ఆలయం నుంచి కలశాలలో నింపిన నవగంగ తీర్థాలను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి అభిషేకం చేశారు. అనంతరం కన్యకాపరమేశ్వరిదేవి ఆలయం నుంచి మంగళ వాయిద్యాలతో, బాణసంచా పేలుళ్లతో ఊరేగింపుగా బయల్దేరి తెల్లా కుల శివ య్యగారి నగరేశ్వర స్వామి దేవస్థానం నుంచి శ్రీకన్యకాపరమేశ్వరిదేవి పురా ణాన్ని తీసుకురావడంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలో హర్యా ణా కళాకారుల అఘోరాల భంభంభోలే భోపాల్ శివశక్తి డ్రమ్స్, శ్రీ కోదండ రామ కోలాటబృందం వారి కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోలీసులు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా బందోబస్తు ..మిగతా 2వపేజీలో

## ఫిర్యాదులు తగ్గించే ప్రయత్నం చేయండి

### ఎస్పీ నచికేత్ విశ్వనాథ్



5లో

### అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలి



వార్త 2వ పేజీలో

## పాపాగ్నీ నదికి... జలకళ

### అధిక వర్షాలతో తీరిన తాగునీటి సమస్య



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక పాపాగ్నీ నదికి జళకళ సంతరించుకుంది. మూడు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు కొండ పైప్రాంతాల నుంచి వర్షపు నీరు పాపాగ్నీ నదికి తాకాయి. దీంతో సోమవారం స్థానిక ఇఓ నాగభూషణం రెడ్డి జలహారతి పట్టి స్వాగతించారు. వర్షాలు లేక నదిలోని బోర్ ల నుంచి నీరు అడుగంటి పోయి, గత కొన్ని నెలలుగా పంచాయతీ పరిధిలోని ప్రజలు తాగునీరు సరఫరా కాక చాలా ఇబ్బందులు పడ్డారు. మూడు రోజులుగా కురిసిన వర్షాలకు తిరిగి జళకళ సంతరించింది. వర్షపునీరు పాపా గ్నీ నదికి చేరడం వల్ల మూడేళ్ల పాటు తాగునీరు ఇబ్బంది తొలిగినట్లేనని ఇఓ నాగభూషణం రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో స్థానిక ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనారిటీ కన్వీనర్ తెలంగాణ వలి, ఫయాజ్, పీరా తదితర ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన రెండో మైసూరు దసరా

(మొదటి పేజీ తరువాయి)



నిర్వహించారు. పాత మార్కెట్ లోని శ్రీ మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయ దసరా ఉత్సవ కమిటీ వారు ఊరేగింపుగా పాత బస్టాండ్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద పూజలు చేసి కలశాన్ని తీసుకెళ్లారు. కోలాట నృత్యం. బ్యాండుమేళం అందరిని ఆకట్టుకుంది. పట్టణ నడిబొడ్డున వున్న శివాలయం రాజరాజేశ్వరి ఉత్సవ కమిటీ వారు దసరా ఉత్సవాల ప్రారంభోత్సవం స్థానిక శివాలయం రాజరాజేశ్వరి ఉత్సవ కమిటీ వారు దసరా ఉత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా కలశాలను ఊరేగిరపుగా తీసుకెళ్లి రాజీవ్ సర్కిల్లోని శివాలయంలో పూజలు చేశారు. బాణసంచా, డప్పువాయిద్యాల మధ్య కలశాలను గ్రామోత్సవం చేశారు. అదేవిధంగా పాత మార్కెట్ లోని రతనాల వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి 250 మందిపైగా సుహాసినులు అగస్త్యేశ్వర ఆలయానికి చేరుకుని గంగా జలంతో నింపిన కలశాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శాస్త్రీనగర్ లోని రాజరాజేశ్వరిదేవి ఆలయం, చౌడేశ్వరీదేవి, పెద్దమ్మతల్లి ఆలయం, ముక్తి రామలింగేశ్వ రాలయం తదితర ఆలయాల నిర్వాహకులు కలశపూజను వైభవంగా నిర్వహించారు. కళాకారుల ప్రదర్శనలు, డప్పువాయిద్యాల ప్రదర్శనలు అలరించాయి.

## ఎమ్మెల్యేపై భగ్గుమన్న అసమ్మతి

(మొదటి పేజీ తరువాయి)

సీనియర్ నేతలు ఆరోపిస్తున్నారు. దీంతో కడప టీడీపీ ద్వితీయ శ్రేణి క్యాడర్ రెండుగా చీలిపోయింది. ఎమ్మెల్యే అనుకూల వర్గం – వ్యతిరేక వర్గంగా మారిపోయారు. కొద్ది నెలలుగా అంతర్గతంగా రాజుకుంటూ వచ్చిన ఈ అసమ్మతి సోమవారం ఒక్కసారిగా భగ్గుమంది. ఆపార్టీ సీనియర్ నాయకుడు పాతకడప కృష్ణారెడ్డి నాయకత్వంలో అసమ్మతి నేతలు దేవుని కడపలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మాధవీ, ఆమె భర్త శ్రీనివాసరెడ్డి వ్యవహార తీరుపై చర్చించారు. పూర్తి వివరాలతో అధిష్టానానికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నారు. అదే క్రమంలో ఎమ్మెల్యేకు మంచి బుద్ది ప్రసాదించాలని వెంకటేశ్వరస్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవుని పాదల చెంత వినతిపత్రం ఉంచారు. తాము పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేస్తున్నా, ఎమ్మెల్యే తమను వేధించడంతో పాటు వైసీపీ నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తూ నిజాయితీగల టీడీపీ కార్యకర్తలను, నాయకులను పట్టించుకోవడం లేదని ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మీడియాతో వాపోయారు. అనంతరం దేవుని కడప ప్రాంగణం బయట ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. అనంతరం భారీ ఎత్తున వాహనాల ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ దేవుని కడప నుంచి కృష్ణాసర్కిల్, అప్సరా, ఎన్జీఓ కాలనీ, ఆర్టీసి బస్టాండ్, కోటిరెడ్డి సర్కిల్, సంధ్యాసర్కిల్, ఐటీఐ మీదుగా బిల్టప్ మీదుగా సాగింది.

### పుత్తా నరసింహారెడ్డితో ప్రత్యేక సమావేశం..

కడప అసమ్మతి నేతలు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కమలాపురం నియోజక వర్గ ఇంఛార్జి పుత్తా నరసింహారెడ్డితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నియోజక వర్గంలో పార్టీ నేతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. తాము పార్టీ కోసం పని చేశామని, కానీ ఎమ్మెల్యే వైసీపీ నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తూ తమను ఆర్థికంగా, రాజకీయంగా అణగదొక్కుతున్నారని ఆరోపించారు. కొన్ని ఘటనలను ఆయనకు వివరించారు. చాలా మంది సీనియర్ కార్యకర్తలు, నాయకులు ఇప్పటికే పార్టీకి దూరమయ్యారని తెలిపారు. తాము పార్టీకి అంకితభావంతో పని చేస్తున్నా ఎమ్మెల్యే, ఆమె భర్త తీరుతో విసిగిపోతున్నామని, అందుకే ఈరోజు బహిర్గతం కావలసి వచ్చిందని చెప్పారు. నియోజక వర్గంలో పార్టీ పరిస్థితి, పార్టీనే నమ్ముకున్న కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయం, ఎమ్మెల్యే తీరును అధిష్టానం



దృష్టికి తీసుకెళ్ళాలని వారు పుత్తాను కోరారు. ఒక్కసారి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పార్టీ జాతీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ఆపాయింట్‌మెంట్ ఇప్పించాలని కోరారు.

### అధిష్టానం దృష్టికి తీసుకెళ్తా.. : పుత్తా

కడప నియోజక వర్గానికి సంబంధించిన వివాదంలో తాను జోక్యం చేసుకోనని రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి అసమ్మతి నేతలకు స్పష్టం చేశారు. అయితే పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పార్టీ భవిష్యత్తు దృష్ట్యా కడప నియోజక వర్గంలో నెలకొన్న పరిస్థితిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. తన దృష్టికి తెచ్చిన సమస్యలను అధినేతకు వివరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అధినేత చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లు పార్టీ కోసం కష్టపడి పని చేసే నేతలకు, కార్యకర్తలకు ఎప్పటికీ అన్యాయం చేయరని, వారికి ఎప్పుడూ అండగా ఉంటారని చెప్పారు. కాగా, మరోవైపు కడపలో భగ్గుమన్న అసమ్మతిపై అధిష్టానానికి అప్పుడే ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. ఇంటెలిజెన్స్ నివేదికలతో పాటు పార్టీ వేగులు వేరువేరుగా నివేదికలు పంపినట్లు సమాచారం. ఏదిఏమైనప్పటికీ నియోజక వర్గంలో అంతర్గతంగా రాజుకుంటూ వచ్చిన తమ్ముళ్ల అసమ్మతి ఒక్కసారిగా బ్లాస్ట్ అయ్యింది. ప్రస్తుతం అసమ్మతి గళం వినిపించిన నేతలకు అండగా మరికొంత మంది సీనియర్ నేతలు రంగంలోకి దిగుతున్నారు. ఇప్పటికే పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. త్వరలోనే అధిష్టానంతో ప్రత్యేకంగా సమావేశమై కడపలో నెలకొన్న పరిస్థితులను నేరుగా ఆధారాలతో సహా వివరించాలని నిర్ణయించారు.

## ఘనంగా ప్రారంభమైన దసరా మహోత్సవాలు

### రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో వాసవి అమ్మవారు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండల స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు ఆర్యవైశ్య సభ్యులు మరియు మహిళా మణులు నూతన అధ్యక్షుడు అయ్యపు వెంకట సురేష్ ఇంటి దగ్గరికి వెళ్లి ఘనస్వాగతంతో ఆహ్వానించి అమ్మవారి శాలకు తీసుకు రావడం జరిగింది. వీరి వెంట మాజీ ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బన్నూరు కృష్ణమూర్తి ముచ్చర్ల వెంకటసుబ్బయ్య మాజీ కమిటీ సభ్యులు మరియు ప్రస్తుత ఆర్యవైశ్య సభ కార్యదర్శి సుంకు సురేష్ కోశాధికారి దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు యువజన సంఘం నాయకులు వెంకటసుబ్బయ్య మహిళా మండలి నాయకురాలు పబ్బతి లక్ష్మీదేవి పాల్గొన్నారు. అమ్మ వారి శాలకు విచ్చేసిన తర్వాత గంగా పూజ గోపూజ గణపతి పూజ పుణ్యాహవచనం రక్షాబంధన రుత్విద్వరణ దీక్షాధారణ మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం కృత్యుగ్రహణం అంకురార్పణ ప్రధాన మండప దేవతారాధన అఖండ దీప స్థాపన లలిత సహస్రనామ కుంకుమార్చన రాజరాజేశ్వరి దేవి వేషాలంకరణ చతుర్వేద స్వస్తి ఆశీర్వచన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాలన్నీ ఆలయ అర్చకులు రంగసముద్రం మధుసూదన్ శర్మ మరియు మండల పురోహితులు బ్రహ్మశ్రీ జూటూరు నరసింహ శర్మ నిర్వహించడం జరిగింది.

## తొలిరోజు రాజరాజేశ్వరీ దేవి అలంకారం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో సోమవారం నుండి దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమవ్వగా తొలి రోజు రాజరాజేశ్వరీ దేవి అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మెయిన్ బజార్‌లోని అమ్మవారిశాల, పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో, పాత మార్కెట్ లోని లలితాదేవి రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో, శాస్త్రి నగర్ లోని రుణవిమోచనేశ్వర సమేత రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో, రామేశ్వరం లోని రాజరాజేశ్వరీ దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో తదితర ప్రాంతాల్లో రాజరాజేశ్వరీ దేవి అలంకరణ నిర్వహించారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలి

### జాయింట్ కలెక్టర్ అధితి సింగ్

**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.



ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు పరిశీలిస్తే...

ప్రొద్దుటూరు మండలానికి చెందిన చెందిన చిన్న గంగన్న మూడు సంవత్సరాల షుగర్, టీబి, ఆయాసం తొ మంచానికే పరిమితం అయినను సదరం ద్వార 75 శాతం సర్టిఫికెట్ ఇచ్చినారు కాని పింఛన్ మాత్రం ఇవ్వలేదని కోరుతూ అర్జీని సమర్పించారు. సిద్దవటం మండలం కడపాయపల్లెకు చెందిన నల్లా వెంకటేశ్వర్లు మా పిల్లలకు తల్లికి వందనం నగదు తమకు ఇప్పించాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. కడప చిన్న చౌకు కు చెందిన కె. పద్మావతీ దేవి తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ సోమవారం అర్జీని సమర్పించారు. పెండ్లిమర్రిమండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన బి. నాగరాజు తనకు వికలాంగుల పింఛన్ మంజూరు చేయాలని అర్జీని సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఓబులమ్మ, ఎస్డీసి వెంకటపతి, డ్వామా పిడి అదిశేషారెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

### –ఆర్టీపీపీ పరిపాలన అధికారి సోమశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన జేఏసీ నాయకులు

**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఆర్టీపీపీ లో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగుల కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి అని జేఏసీ నాయకులు అన్నారు. సోమవారం ఆర్టీపీపీలో ఫౌంటెన్ సర్కిల్లో ఉన్న మహాత్మ జ్యోతి రావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం, ఆర్టీపీపీ పరిపాలన అధికారి సోమశేఖర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతు దీర్ఘకాలంగా ఉన్న విద్యుత్ ఉద్యోగుల కార్మికుల సమస్యలు పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్తులో మరింత ఉదృతమైన కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



## నాగసానిపల్లెలో రాష్ట్రీయ పోషణా మహోత్సవం




**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మహోత్సవాలు సోమవారం ఖాజీపేట మండలం నాగసానిపల్లె సచివాలయంలో ప్రారంభించారు. పోషణా మహోత్సవాల్లో భాగంగా ఈసీసీ డే కి సంబంధించి మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆధార్ శీల ద్వారా ప్రీస్కూలు కార్యక్రమాలను అందించారు. పిల్లలందరికీ నవచేతన సిలబస్ ద్వారా తల్లిదండ్రులకు అవేర్నెస్ కల్పించారు. ఇందులో భాగంగా ప్రీస్కూల్ అంటే ఆదర్శలకు సంబంధించి వస్తున్నటువంటి సిలబస్ లో పిల్లల యొక్క అన్ని రకాల అభివృద్ధిలకు సంబంధించి విషయాలను తెలియపరచి ఇందులో పిల్లల్ని భాగస్వాముల్ని చేయడం జరుగుతుంది కాబట్టి పేరెంట్స్ కూడా అంగన్వాడి సెంటర్ కు సంబంధించి తమ పిల్లల్ని కచ్చితంగా హాజరయ్యేటట్లు చూసుకోవాలి అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి భారతి మరియు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## అంకాలమ్మ తల్లి సేవలో వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** దసరా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మంగళవారం మొదటి రోజు అంకాలమ్మ తల్లి దేవస్థానం లో వైయస్ మనోహర్ రెడ్డి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా అంకాలమ్మ తల్లి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ అమ్మవారికి ఉదయాస్తమాన పంచామృతాభిషేకం సహస్రనామార్చన కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. పై కార్యక్రమాలకు ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ ప్రత్యేక ఆహ్వానం మేరకు వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొనగా వారి ఆహ్వానించి దృశ్యాలువతో సత్కరించి అమ్మవారి ఆశీస్సులను ఆలయ అర్చకుల చేత దీవెనలు అందించారు. ఈ సందర్భంగా మునిసిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకాలమ్మ తల్లి దేవి శరన్నవరాత్రుల మొదటి రోజు పూజలు నిర్వహించడం సంతోషాన్ని కలిగిస్తోందని, ఈ నవరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు చంద్రమౌళి, దాసరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ఎస్పీని కలిసిన
## ఎన్జీవో సంఘం నాయకులు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ను సోమవారం ఎన్జీఓ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ కి పూల కుండీని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్జీవో సంఘం కడప జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి నిత్యపూజయ్య, కోశాధికారి శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీ రాజశేఖర్, ఎన్జీఓ సంఘం నాయకులు పద్మనాభ రావు తదితరులు కలిశారు. ఇటీవల జరిగిన ఎన్జీఓ సంఘం ఎన్నికల్లో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వారు ఎస్పీకి వివరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ తమ పరిధిలో ఎన్జీఓ ఉద్యోగుల సమస్యలు ఏమైనా ఉంటే తప్పక పరిష్కరిస్తామన్నారు. స్పందించిన ఎస్పీ కి ఎన్జీఓ సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

## మహిళలు ఆరోగ్యంగా జీవిస్తేనే కుటుంబం అంతాబాగుంటుంది

### వైద్యాధికారి శ్రీనివాసులు



**బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్ :** మహిళలు ఆరోగ్యంగా జీవిస్తేనే ఆ కుటుంబం బాగుంటుందని వైద్యాధికారి శ్రీనివాసులు అన్నారు. మండలంలోని రాజుపాలెంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లో సోమవారం స్వస్థనారి స్వశక్తి పరివార అభియాన్ వైద్య శిబిరాన్ని సర్పంచ్ రమాదేవి, వైద్యాధికారి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు వైద్యుల వద్ద చూపించుకొని వారికి ఉచితంగా మందులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ క్యాన్సర్‌కు భయపడవలసిన అవసరం లేదన్నారు. ప్రాథమిక దశలోనే ఆ వ్యాధిని నివారించవచ్చు అన్నారు. ప్రజలు ఆహార ఆరోగ్య అలవాట్లను మార్చుకుంటే ఆరోగ్యంగా జీవించగలుగుతానన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని జబ్బులకు పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు. కాన్పులను కూడా ప్రైవేట్ ఆసుపత్రులకు పోవద్దన్నారు. అన్ని వసతులు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్నాయన్నారు. ఈ పరీక్షలు అక్టోబర్ రెండవ తేదీ వరకు జరుగుతాయని, ఎవరికైనాఅనారోగ్యంగా ఉంటే పరీక్షలు చేయించుకోవచ్చని ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రావతి, సూపర్వైజర్ వెంకటమ్మ వైద్య సిబ్బంది వీరి జనార్ధన్ రావు, రాధా శాంతి, అంగన్వాడీ సూపర్వైజర్ సువర్ణ, పంచాయతీ సెక్రటరీ లక్ష్మీ ప్రసన్న, ఆశాలు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

### పోరుమామిళ్లలో పోలీస్ కళాజాత కార్యక్రమం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఉత్తర్వు మేరకు, మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్ ఆదేశానుసారం కడప పోలీస్ కళాజాత బృందం వారు సోమవారం నర్సరామ్ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో యువతా మేలుకో అనే శీర్షికన మాదక ద్రవ్యాలు (ముఖ్యంగా గంజాయి)వాటి వాడకం వల్ల కలిగే అనర్ధాలు, వాటి నుండి ఎలా బయటపడాలి మొదలగు వాటి గురించి ఒక నాటక రూపంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రతి కాలేజీలోనూ ఒక ఈగిల్ టీంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మత్తు పదార్థాల గురించి సమాచారాన్ని ఈగిల్ టీం కు కానీ, పోలీస్ వారికి కానీ తెలియపరచాలి. అలాగేఎవరైనా పోరుమామిళ్లలో మత్తు పదార్థాలు అమ్మినా, మత్తు పదార్థాలు తీసుకున్నట్లు సమాచారం వచ్చిన వెంటనే పోలీసు వారికి తెలియజేయాలి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల యాజమాన్యం ఓబుళరెడ్డి, పోరుమామిళ్ల సీఐ శ్రీనివాసులు ఎస్సై కొండారెడ్డిలు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి దేవిగా కన్యకా పరమేశ్వరి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కన్యకా పరమేశ్వరి అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం స్థానిక పట్టణ పరిధిలోని మెయిన్ బజార్‌లో ఉన్న అమ్మ వారి శాల ఆలయంలో దేవీ నవరాత్రులు (దసరా) ఉత్సవాలలో భాగంగా ఆల య కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి అమ్మవారికి వేద పండితులు పంచామృతా లతో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలో వెలసి ఉన్నశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య స్టేట్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ పూజా కార్యక్రమంలో పాల్గొని వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు అనంతరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొండపల్లి సుబ్బారావు సాధనంగా ఆహ్వానించి నవరాత్రి ఉత్సవాల గురించి వివరించారు. అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం ఉపాధ్యక్షులు జూటూరు నాగరాజా చాటకొండుసత్యనారాయణ ప్రసాద్ కొప్పరపు శ్రీనివాసులు కమిటీ సభ్యులు జూటూరు లచ్చి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ



**కలసపాడు, మేజర్‌న్యూస్:** ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త నిరసనలో భాగంగా సోమవారం కలసపాడులో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఓటర్ల జాబితా విషయంలో అవకతవకలు సృష్టించి అనేక దొంగ ఓట్లను నమోదు చేసి ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడుస్తుందని, దీనిపైన కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడుతుందని ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు, సోమవారం కలసపాడులో సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు. జిల్లావ్యాప్తంగా లక్ష సంతకాల సేకరణ చేసి ఓట్ చోరీకి వ్యతిరేకంగా ప్రతి పౌరుడికి తన ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్యం తీసుకువచ్చి, ప్రతి ఓటర్ యొక్క గళాన్ని ఎన్నికల సంఘానికి తెలిసే విధంగా ఈ సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ సభ్యులు డాక్టర్ అన్వర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న రామిరెడ్డి, కలసపాడు మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, బి. కోడూరు మండల అధ్యక్షుడు గుర్రప్ప, కాశినాయన మండలం అధ్యక్షుడు పుల్లూరు ఖాజావలి, కాంగ్రెస్ నాయకులు భాష, కిషోర్, ముజాహిద్ ,సాల్మన్ , నాయబ్ రసూల్, బాల శేఖర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టండి



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** వర్షాకాలం సందర్భంగా కడప నగరంలో ప్రజలకు ఎటువంటి సీజనల్ వ్యాధులు బారిన పడకుండా పారిశుద్ధ్య పనులు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కడప నగరపాలక సంస్థ వైద్యాధికారి రమేష్ పేర్కొన్నారు, సోమవారం నగర పరిశీలనలో భాగంగా నార్త్, ఈస్ట్ జోన్‌లను పరిశీలించారు, ఈ సందర్భంగా 30 వ డివిజన్ నందు ఉన్న చెత్త కుప్పలు వెంటనే తొలిగించాలని తెలిపారు, భాద్యతరహితంగా ఉన్న కమర్షియల్ షాప్ ఓనర్స్‌కి చలానాలు వెయ్యాలని సానిటరీ ఇన్స్పెక్టర్‌కు ఆదేశాలు జారీచేసారు. 25వ డివిజన్ ఆకుల వీధిని సందర్శించారు. క్లాప్ వెహికల్ ప్రతీ ఇంటి నుండి తప్పనిసరిగా చెత్తను సేకరిస్తూ, వాహనం పూర్తిగా నిండేదాకా చెత్తను సేకరించాలని వాహన ఇంచార్జ్ లకు తెలిపారు, పాత బస్టాండ్ నందు ఉన్న అన్నా క్యాంటీన్ తనిఖీ చేసి, ప్రజలకి అందించే భోజనంలో పరిశుభ్రతను పాటించాలని ఎలాంటి లోటు పరిశుభ్రతను పాటించాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.

# ఈశ్వరీ దేవి ఆశ్రమం లో శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు అమ్మవారి దర్శనం

## ప్రధాన అర్చకుడు సుబ్బరాయుడు స్వామి



**బద్వేల్ మేజర్న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ని కుమ్మరగొట్టాల సమీపంలో వెలసియున్న శ్రీ ఈశ్వరీ దేవి ఆశ్రమం నందు దేవి నవరాత్రుల సందర్భంగా మొదటి రోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచారు.. శ్రీ ఈశ్వరి దేవి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ గోవిం దీన్నే సుబ్బరాయుడు స్వాముల వారి ఆశీస్సులతో ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైనవి. తెల్లవారుజామునుండే గణపతి పూజ. పంచామృతాభిషేకము. కుంకుమార్చన . నవగ్రహ శాంతి హెూమములు జరుగుచున్న వి. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు తీసుకొని పరమానందము పొందుతున్నారు .ఈరోజు మొదటి రోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో ఉభయ దాతలు. శ్రీ గోవిం దీన్నే నాగరత్న చారి ధర్మపత్ని శ్రీమతి లక్ష్మీ ఈశ్వరమ్మ గోవిం దీన్నే శ్రీ చిరంజీవి ఆచారి ధర్మపత్ని శ్రీమతి మాధురి శ్రీ కలసపాడు వెంకట సురేష్ వీరి ధర్మపత్ని శ్రీమతి పుష్పలత . శ్రీ బాణాల భాస్కరాచారి గారు వీరి ధర్మపత్ని శ్రీమతి శాంతి . శ్రీ గూడూరు సునీల్ కుమార్ ఆచారి వీరి ధర్మపత్ని శ్రీమతి నితీష ఈ కార్యక్రమంలో ఉభయ దాతలుగా ఉదయం నుండి అన్ని రకాల అమ్మవారి పూజా కైంకర్యములలో ప్రత్యేక దాతలుగా ఉన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమాలు శ్రీ ఈశ్వరీ దేవి ఆశ్రమ కార్యకర్తలుగా శ్రీ కుమ్మర వెంకట రాజేష్ శ్రీ గోవిం దీన్నే చిన్న బ్రహ్మయ్య ఆచారి శ్రీ సి వి నాగేశ్వరరావు కమిటీ సభ్యులు గాను మరియు మహిళా మండలి సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాల పర్యవేక్షణ జరుగు తున్నది. పూజల అనంతరం. హెూమానంతరము ఉభయ దాతల కుటుంబ సభ్యులకు ఇచ్చుటే అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయ డమైనది. ఈ దైవ కార్యక్రమాలలో ప్రజలు విరివిగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదములుసేవించిఆనందించవలసినదిగా ఆహ్వా నిస్తున్నాము. ఇట్లు ఈశ్వరీ దేవి ఆశ్రమం నిర్వాహకులు కమిటీ సభ్యులు తెలిపారు.

# డీఎస్సీలో రెండు ఉద్యోగాలకు ప్రతిభా పుల్లప్ప బాబు



**సింహాద్రిపురం మేజర్న్యూస్ :** కడప జిల్లా సింహాద్రిపురం మండలం సింహాద్రిపురం ఎస్సీ కాలనీకి చెందిన పుల్లప్ప బాబు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్వహించిన డీఎస్సీలో అత్యంత ప్రతిభను కనబరిచి సోషల్ స్కూల్ అసిస్టెంట్ జిల్లా 34 ర్యాంకు (ఎస్సీ కాస్ట్ లో మొదటి ర్యాంకు) టీజీటీ సోషల్ జోన్ లో 96వ ర్యాంకు (ఎస్సీ కాస్ట్ లో 5వ ర్యాంకు) రెండు ఉద్యోగాలకు అర్హత సాధించారు. సామాజికంగా వెనుకబడిన ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి చదువు పట్ల ఎంతో క్రమశిక్షణలో ఎదిగి, యోగి వేమన్న విశ్వ విద్యాలయం కడప నందు పీజీలో పట్టా పొందారు. కడప జిల్లా పరిసరాలలో వివిధ డిగ్రీ మరియు జూనియర్ కాలేజీలలో సోషల్ బోధకుడిగా పనిచేస్తూ ఒక ఆదర్శవంతమైన అధ్యాపకుడిగా పేరు పొందారు. ఉన్నత విద్యావంతుడైన పుల్లప్ప బాబు రెండు పోస్టులకి ఎంపిక కావడంతో తల్లిదండ్రులు మరియు అన్నదమ్ములు సహెూదరులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తన భార్య స్వప్న తను ప్రిపరేషన్ లో ఉన్నప్పుడు చదువుకు ఎంతో ప్రోత్సాహం అందించిందని అన్నారు. అలాగే ఇతను తల్లిదండ్రులు కలలను సహకారం చేసిన వారికి జన్మనిచ్చినందుకు జీవితాంతం రుణపడి ఉంటాను అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా అధ్యాపకులు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

# రిమ్స్‌లో అట్టహాసంగా ఎంబిబిఎస్ ఓరియెంటేషన్ ప్రోగ్రాం



**రిమ్స్, కడప మేజర్న్యూస్ :** కడప,రిమ్స్ వైద్య కళాశాలలో సోమవారం జరిగిన తొలి సంవత్సరం ఎంబిబిఎస్ విద్యార్థుల ఓరియెంటేషన్ ప్రోగ్రాం ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్య క్రమం ద్వారా విద్యార్థులకు వారి విద్యా ప్రయాణం ఎలా ఉండాలి, చదువుపై దృష్టి ఎలా పెట్టాలి, క్యాంపస్ వాతావరణం ఎలా ఉంటుంది వంటి విషయాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన మరియు గణపతి పూజతో ప్రారంభమైంది. అనంతరం ప్రతి డిపార్ట్మెంట్ యొక్క ఫ్యాకల్టీ సభ్యులు తమ పరిచయాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. వారు తమ సందేశాల్లో విద్యార్థులకు విద్య, నైతిక విలువలు, మరియు భవిష్యత్తులో ఒక మంచి వైద్యులుగా ఎలా ఎదగాలి అనే విషయాలపై ప్రేరణాత్మకంగా మాట్లాడారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని తమ కొత్త ప్రయాణాన్ని ఆరంభించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జమున, సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటే శ్వరరావు, మెంటల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరాముడు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పెంచలయ్య, ఇతర అధ్యాపకులు మరియు అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# టిటిడి కళ్యాణ మండపాన్ని వినియోగంలోకి తేవాలి

**– నిర్మాణం ఎంత ముఖ్యమో, నిర్వహణ కూడా అంతే ముఖ్యం**

**– ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి**



**వేంపల్లె మేజర్న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపాన్ని వినియోగంలోకి తేవాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల కోసం 20 ఏళ్ల క్రితం వేంపల్లెలో టిటిడి కళ్యాణ మండపాన్ని నిర్మించారన్నారు. అయితే నిర్వహణ లోపం కారణంగా శిథిలావస్థకు చేరుకుందని, రూ.2.30 కోట్లతో నూతన నిర్మాణం చేశారన్నారు. పనులు పూర్తై ఏడాది గడుస్తున్నా ప్రారంభానికి నోచుకో లేదన్నారు. మళ్లీ శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. నిర్మాణం ఎంత ముఖ్యమో నిర్వహణ కూడా అంతే ముఖ్యమన్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి, ప్రాభించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, రామకృష్ణ, బండారు వెంకటేష్, రవీంద్రనాథ్ రెడ్డి, అమర్, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ పోషణ మాసం ఉత్సవాలు



**పెండ్లిమర్రి మేజర్న్యూస్ :** మండలంలోని రంపతాడు సచివాలయం ఎగువ పల్లి గ్రామం నందు సి డి పి ఓ శాంతమ్మ పర్యటించి,, ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాస ఉత్సవాలు సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు నెలరోజుల పాటు జరుగుతాయని తెలిపారు.. ఆ క్రమంలో సి డి పి ఓ సచివాలయం నందు గర్భవతులు మరియు బాలింతలకు ఆహారం ఏ విధంగా తీసుకోవాలి, మరియు మూడు సంవత్సరాల లోపు పిల్లల కు తల్లిదండ్రులు ఆహారం ఏ విధంగా ఇవ్వాలి అలాగే పిల్లల ఆహార అలవాట్లు ఏ విధంగా ఉండాలి ప్రతి నెల పిల్లల యొక్క ఎత్తు బరువు ఎలా ఉండాలి, మరియు గర్భవతిగా ఉన్న స్త్రీ ప్రసవింశచిన గంటలోపే ఆమె పాలు మాత్రమే ఇవ్వాలని,, అలా ఆరు నెలలు పూర్తయిన బిడ్డకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలని, వీటితోపాటు ఆకుకూరలు కూరగాయలు ఫలాల గురించి అవగాహన కల్పించారు.. అంగన్వాడీ కేంద్రంలో మూడు సంవత్సరాల నుండి 6 సంవత్సరాల పిల్లలకు ప్రీ స్కూల్ యాక్టివిటీస్ ఏ విధంగా చేయిస్తారు. మరియు ప్రీ ప్రైమరీ వన్, ప్రీ ప్రైమరీ టు సిలబస్ ఏ విధంగా చెబుతున్నారు. పిల్లలకు ఆట పాటలతో పాటు విద్య ఏ విధంగా అంగన్వాడి వర్కర్లు చెబుతున్నారు అనే విషయాలు వారితో చర్చించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యలత మరియు గ్రామ పెద్దలు, అంగన్వాడి వర్కర్లు, ఏ.ఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 1793 నూ వెంటనే రద్దు పరచాలి

**బలిజ కులస్తుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రభుత్వం నిర్ణయం దుర్మార్గపు చర్య**

**శ్రీకృష్ణదేవరాయల బలిజ సంఘ నాయకులు తహసిల్దార్‌కి వినతి**



**సింహాద్రిపురం మేజర్న్యూస్ :** పులివెందుల నియోజకవర్గ సింహాద్రిపురం మండలంలో శ్రీకృష్ణదేవరాయల బలిజ సంఘం నాయకుల ఆధ్వర్యంలో సోమవారం సింహాద్రిపురం లోని మండల తహసిల్దార్ కె వెంకట సాయినాథ్ రెడ్డి కలిసి జీవో నెంబర్ 1793 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బలిజ సంఘం అధ్యక్షుడు తుపాకుల రాఘవేంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దొమ్మర కులస్తులను పేరు మార్చి "గిరి బలిజ" అని గుర్తిస్తున్నట్లు జీవోను ఇవ్వడం మా బలిజ కులస్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దుర్మార్గపు చర్యగా ఉంది . సనాతన కుల వ్యవస్థలో మహెూన్నత చరిత్ర కలిగిన కులంలో ఇప్పటివరకు ఇతర కులస్తుల పేర్లు నమోదు చేయలేదు ఇప్పుడు దొమ్మర కులస్తులను " గిరి బలిజ" అని జోడించడం చాలా అన్యాయం. గిరి బలిజలో " బలిజ అనే పదాన్ని తొలగించి ఇచ్చిన జీవో నెంబర్1793 నూ ఉప సంహరించుకోవాలని శ్రీకృష్ణదేవరాయల బలిజ సంఘం నాయకులు తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసి జీవో నెంబర్1793 వెంటనే రద్దు చేయకపోతే బలిజ కులస్తులకు చెందిన కర్ణాటక తమిళనాడు తెలంగాణ రాష్ట్రాలను కూడా పెద్ద ఎత్తున ర్యాలీలు నిరసనలు ధర్నాలు ఒక ఉద్యమం చేసే విధంగా కార్యచరణ రూపొందిస్తామని తెలియజేస్తున్నాము.. కూటమి ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలోచన చేసి మా ఆత్మగౌరవం దెబ్బతినేలా కాకుండా బలిజ కులస్తుల గౌరవం కాపాడతారని ఇచ్చిన జీవోను వెంటనే రద్దు పరుస్తారని శ్రీకృష్ణదేవరాయల బలిజ సంఘ నాయకులు అందరూ కూటమి ప్రభుత్వాన్ని కోరడమైనది..ఈ కార్యక్రమంలో డాక్టర్ గన్నమంతి సాయి, ఫిజియోథెరపీ, వైస్ ప్రెసిడెంట్ శంకర్, మరియు ఇండ్ల రామకృష్ణ, బలిజ సంగీలు తుపాకుల్ రమణ, తోట మధు,బాబ్జీ, చావిడి యశ్వంత్, దూలం శివ,రామలకుష్మ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లి గంగమ్మ ఆలయంలో దసరా వేడుకలు ప్రారంభం



**బ్రాహ్మణపల్లి మేజర్న్యూస్ :** బ్రాహ్మణపల్లి గ్రామంలో "మా లే గంగమ్మ ". దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైనవి మొదటి రోజు సోమవారం అమ్మ వారికి పంచామృత అభిషేకం ప్రత్యేక పూజల అనంతరం అమ్మ వారు ప్రత్యేక అలంకారంలో అమ్మ వారు దర్శన మిచ్చారుసోమవారం అమ్మ వారిని శ్రీ బాల త్రిపురాంబ దేవిగా అలంకరించి పూజలు చేయడం జరిగింది. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసా దాలను భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

### - తహసిల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలను వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ సంజీవరెడ్డి మండల అధికారులను ఆదేశించారు. సోమ వారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసీల్దార్ సంజీవరెడ్డి, హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీక రించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచా రణ జరిపి వారికి న్యాయం చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిం చారు. ఈ సందర్భంగా పలువురు వివిధ రకాల అర్జీలు అందించారు. వీటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని మండల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో హరికృష్ణ యాదవ్, మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు కళావతి, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న వరి పంటను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి

### వార్తకు స్పందన



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం, కొండూరు గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వరి పంటను పరిశీలించడానికి రాని అధికారులు అని ఆదివారం వచ్చిన వార్తపై స్పందించిన మండల వ్యవసాయ అధికారి కృష్ణ సుమంత్ రెడ్డి...... సోమవారం నాడు కొండూరు గ్రామానికి వెళ్లి వరి పంటను పరిశీలించటం జరిగింది.. అలాగే రైతు సేవా కేంద్రంలో జరుగుతున్న యూరియా పంపిణీని దగ్గరుండి పరిశీలించారు. అక్కడున్న రైతులతో కలిసి చర్చించారు.

## పగలే వెలుగుతున్న వీధి దీపాలు



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** విద్యుత్ అధికారులు పర్యవేక్షణ లోపం, గ్రామపంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం కారణంగా పట్టపగలే వీధి దీపాలు వెలుగుతూ వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను విద్యుత్ సిబ్బంది, కార్యదర్శులు పట్టించు కోవడం లేదని పలువురు విమర్శి స్తున్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతుండడంతో వందలాది యూనిట్లు విద్యుత్ వృథా అవుతున్నది. ఫలితంగా విద్యుత్ శాఖ, గ్రామ పంచాయతీలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ప్రత్యేక లైన్‌లు ఆన్‌ఆఫ్ స్విచ్‌లను ఏర్పాటు చేస్తేనే ఈ సమస్యకు పరిష్కారం అవుతుంది. ప్రభుత్వం నిరంతరం విద్యుత్‌ను అందించడానికి వేల కోట్ల వెచ్చిస్తున్నా విద్యుత్‌ను ఆదా చేయాల్సిన సంబంధిత అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పంచాయతీ ఆదాయం,జనాభా మేరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయగా రాత్రి పూట ఆన్ చేసి ఉదయం పూట ఆఫ్ చేయాలి. కానీ అలా జరగడం లేదు. దీంతో గ్రామ పంచాయతీలకు వేల రూపాయల బిల్లులు వస్తున్నాయి. అధికారులు స్పందించి గ్రామాలలో వీధిలైట్లకు ప్రత్యేక లైన్ ఏర్పాటుచేసి ఆన్‌ఆఫ్ స్విచ్‌లను అమర్చాలని మండల ప్రజలు కోరుతున్నార్ను

## చెర్లోపల్లి లేఔట్ లో రహదారి కోసం కలెక్టరేట్ ఎదుట సిపిఎం ఆందోళన

### దారి ఏర్పాటు చేయకపోతే పోరాటం తీవ్రం చేస్తాం.

### కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాలో సీపీఎం నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్.




**కడప సిటీ మేజర్‌న్యూస్ :** కడప నగరం శివారు ప్రాంతంలో వున్న చెర్లోపల్లి లే అవుట్ లో తక్షణమే రహదారి ఏర్పాటు చేయాలని సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్ డిమాండ్ చేశారు.సోమవారం నాడు కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చెర్లోపల్లి లేఔట్ లో రహదారి ఏర్పాటు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ కడప నగరంలో ఉన్న నిరుపేదలను గుర్తించి వారందరికీ చెర్లోపల్లి లేఔట్ లో ఇంటి పట్టాలు మంజూరు చేశారని ఆయన తెలిపారు. ప్రస్తుతం అనేకమంది పేదలు కడప నగరంలో పెరిగిన ఇంటి భారతీయులు చెల్లించలేక తమకు ఇచ్చిన ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి కృషి చేశారన్నారు. ఈ తరుణంలో అక్కడ ఇల్లు నిర్మించుకున్న ప్రజలు రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు.చెర్లోపల్లి లేఔట్ లో తూర్పు వైపు ఉన్న కాలనీకి రహదారి సౌకర్యం లేకపోవడం వలన ప్రజలు కష్టాలు పడుతున్నారని ఆయన తెలిపారు.దీనితో పాటు స్మశానం, విద్యుత్, డ్రైనేజ్, మంచి నీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు అధికారులకు విజ్ఞప్తి చేసిన స్పందన లేదన్నారు.కాలనీలో ప్రధాన రహదారి లేకపోవడం వల్ల ఇంటి నిర్మాణాలు చేపట్టడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు.కొంతమంది ప్రజలు అక్కడ ఇల్లు నిర్మాణం చేపట్టారని, అందులో నివాసం ఉంటున్నారని, కానీ వారి ఇంట్లోకి వెళ్లేందుకు కూడా దారి లేక అష్ట కష్టాలు పడుతున్నారని వారన్నారు. చెర్లోపల్లి లేఔట్లో ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని అధికారులను కోరితే రెవెన్యూ, హౌసింగ్ అధికారులు మా పరిధిలో లేదని, కార్పొరేషన్ అధికారులు తమకు సంబంధించిన అంశం కాదని, హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యంతో వాయిదాలు వేస్తున్నారని వారన్నారు.కాలనీ ఏర్పడి 17 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటివరకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. వర్షం వస్తే ప్రజలు కాలనీలోకి వంక దాటుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, అక్కడ రహదారి నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్య ప్రజలు నివసించే కాలనీల పట్ల కనీస స్థాయిలో స్పందన లేదని వారన్నారు.వర్షాకాలంలో ప్రజలు కాలనీలోకి వెళ్లేందుకు ఇబ్బందులు పడకుండా తక్షణమే రహదారి ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు ఏమాత్రం కాలయాపన చేయకుండా సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బి. దస్తగిరిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, నగర కమిటీ సభ్యులు పి.చంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి, నరసింహ, గోపాల కృష్ణయ్య, తిమ్మయ్య, గోవిందు, నారాయణరెడ్డి, ప్రవీణ్ కుమార్ , శేఖర్, సుబ్బారాయుడు, రఘు, రవి, విజయ్, ఉదయ్, కృష్ణారెడ్డి, వసంత కుమారి, శ్రీనివాసులురెడ్డి, బాల సుబ్బయ్య, మల్లేశ్వరయ్య, రామకృష్ణ, శంకర్, షాహిదా బాను, సావిత్రి, కళావతి, సురేంద్ర, రవిశంకర్, ఆంజనేయులు, మల్లేశ్వర రెడ్డి, రవి, మత్తయ్య, అరిఫుల్లా, మహేందర్, సుబ్బారాయుడు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు తగ్గించే ప్రయత్నం చేయండి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా నుంచి వచ్చే సమస్యల ఫిర్యాదులను తగ్గించేందుకు సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలో వాటిని పరిష్కరించే మార్గం వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశించారు, ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా చరవాణిలో మాట్లాడి చట్టపరమైన పరిధిలో సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు, పోలీస్ శాఖ ద్వారా పరిష్కారమయ్యే ప్రతి సమస్యను ప్రజలు స్వేచ్ఛగా తమ పరిధిలో ఉన్న పోలీసుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి సుధాకర్, డిటిసి డిఎస్పి అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు,

## స్త్రీలుపౌష్టికాహారం తీసుకోవాలి

### ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ షేక్. రోషిణి - ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని డాక్టర్ రోషిణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య లు. పేర్కొన్నారు.మండల పరిధిలోని చింతకుంట 2 సచివాలయం నందు గ్రామ ఆరోగ్య కేంద్రంలో గురువారం ఈ కార్యక్రమం వైద్య మరియు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మండల వైద్యాధికారిణి షేక్. రోషిణి ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య లు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం గా ఉంటేనే కుటుంబంతోపాటు దేశం అభివృద్ధి చెందుతుందనే లక్ష్యముతో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు, పతి గర్భిణీ స్త్రీలు టీకాలు, ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని రక్తహీనత రాకుండా ఐరన్ మాత్రలు వేసుకోవాలని కోరారు. గర్భిణి స్త్రీలు పోషక విలువలు కలిగిన అన్ని ఆహార పదార్థాలను భుజించాలని అంగన్వాడి కేంద్రం నందు పోషక ఆహార కిట్టు ను తీసుకొని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మ ఇవ్వాలని కోరారు.ఆడబిడ్డల ఆరోగ్యమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ అభియాన్‌లో, మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపర్చే దిశగా ఎన్నో సేవలు కల్పిస్తున్నామన్నారు ప్రధాన మంత్రి మాతృ వందన యోజన కింద ప్రయోజనాల పంపిణీ, ఆయుష్మాన్ వయ వందన కార్డులు, పోషణ ట్రాకర్‌లో లబ్ధిదారుల నమోదు, ఆహారపు ప్యాకెట్ల పంపిణీ వంటి సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు, .అలాగే కిశోర్ బాలికలు రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారంపై అవగాహన కల్పించడంతో పాటు తల్లి మరియు శిశు రక్షణ కార్డుల జారీ వంటి కార్యక్రమాలు కూడా ఉంటాయని పేర్కొన్నారు, మహిళలు, గర్భిణులు, చిన్నారులు వ్యాధి నిరోధక టీకాల వేయుంచుకోవాలి. అనంతరం గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ సుధ ఏఎన్ఎం రెడ్డి కుమారి అంగన్వాడి టీచర్లు యల్. స్వర్ణలత, జి. లక్ష్మి, పి. సుగుణ కుమారి, సి. లక్ష్మి నరసమ్మ, ఆశాకార్యకర్తలు, గర్భవతులు బాలింతలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంత్యక్రియలలో పాల్గొన్న సిఎస్ఐ బిషప్ సంతోష్



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండల కేంద్రమైన కలసపాడు లో క్రిస్టియన్ లైన్ లో ఉన్న విశ్రాంత ఉపాధ్యాయురాలు నాగ దాసరి చంద్ర లీలమ్మ (85) గత కొంతకాలంగా అనారోగ్యంగా ఉండి నిన్న మధ్యాహ్నం మృతి చెందారు. వీరి అంత్యక్రియలు ఎస్పీజీ పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు దేవాలయ ప్రాంగణంలోని సమాధుల తోటలో నిర్వహించారు. వీరు కొన్ని సంవత్సరాల పాటు ఎస్పీజీ యూపీ పాఠశాలలో హిందీ పండిట్ గా పనిచేశారు. ఈ భూస్థాపన కార్యక్రమంలో బిషప్ రైట్.రెవరెండ్.సంతోష్ ప్రసన్న రావు, డిసి రెవరెండ్.ఆనంద్ కుమార్,ప్రెస్బిటర్ రెవరెండ్ ఆశిష్ గాబ్రియేల్, రెవరెండ్ సామ్యూల్,రెవరెండ్. రాజేంద్ర, రెవరెండ్. సంజయ్ మధు,పిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, ప్రభాకర్,సుధీర్,నాగేశ్వర్ రావు,పులి వీరారెడ్డి,తిమ్మిశెట్టి ప్రభాకర్,మురళి, రాంబాబు,లక్ష్మీరెడ్డి, వీరస్వామి, మాబు హుస్సేన్, గర్రె నారాయణ, ఉపాధ్యాయ సంఘ నాయకులు రమణారెడ్డి, వినోద్, కేజే ప్రవీణ్, కేజీబీవీ ప్రిన్సిపాల్ రెడ్డిజ్యోతి, ఆర్సీయం ఫాదర్ రెవరెండ్.కొత్తపల్లి మనోహర్,డేవిడ్, థామస్,అంబేద్కర్,వినయదాస్, సైమన్, కమలాకర్, జాకబ్, ప్రసన్న, చిట్టిబాబు, రవి సుధాకర్ సంఘ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లె ఎస్సీ కాలనీ కి సొంత ఖర్చులతో కరెంట్ లైన్ , విద్యుత్ దీపాలు ఏర్పాటు. వైసిపి నాయకుడు

**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం, ఎగువ.రామాపురం గ్రామ పంచాయతీ లో రెడ్డిపల్లి గ్రామ ఎస్సీ కాలనీ కి వెళ్లే సిమెంట్ రోడ్ వెంబడి విద్యుత్ దీపాలు మరియు కరెంట్ లైన్ఏర్పాటు చేయాలని ఎన్నో సార్లు కలసపాడు మండల అధికారులకు తెలియజేసిన స్పందించలేదు. దీంతో మండల వైసీపీ నాయకుడు బోరు బాల అంకిరెడ్డిని ( బాలుడు)ను అడిగిన వెంటనే ఆయన స్పందించి అంగన్వాడీ స్కూలు నుంచి రెడ్డిపల్లె ఎస్సీ కాలనీ వరకు కరెంట్ లైన్ మరియు విద్యుత్ దీపాలు తన సొంత ఖర్చులతో మండల వైసీపీ నాయకుడు బాల అంకిరెడ్డి (బాలుడు) ఏర్పాటు చేశారు. గతం లో ఈ దారి వెంబడి వెళ్ళాలి అంటే చీకటి మరియు పాముల భయంతో వెళ్ళాల్సి ఉండేది.ఇప్పుడు ఆ భయం లేకుండా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసిన వైసిపి నాయకుడు బాల అంకిరెడ్డి (బాలుడి)కి రెడ్డిపల్లె ఎస్సీ కాలనీ ప్రజలు ఆయనకు ఎప్పుడు రుణపడి ఉంటామని వారు తెలియజేశారు .

## విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

**ఉత్తమ విద్య అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం – దేశానికే మోడల్ గా వన్ క్లాస్ వన్ టీచర్ విధానం – డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**



**అట్లూరు, మేజర్‌న్యూస్ :** విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో చదివిన నారా లోకేష్ కు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ ను అప్పగించడం తోనే రాష్ట్ర ప్రజలందరూ విద్యాశాఖను సరైన వ్యక్తి చేతిలో ఉందని సంతోషాన్ని వ్యక్త పరిచారని పేద పిల్లలకు విద్యార్థులకు బాసటగా నిలుస్తూ విద్యావ్యవస్థలో పెను మార్పులను తీసుకొస్తున్నాడని తల్లిదండ్రులు తమ పిల్లల్ని గవర్నమెంట్ స్కూల్ లలో చదివించడానికి ఇష్టపడని వారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రైవేట్ బడి కంటే కూడా గవర్నమెంట్ బడులలో విద్యార్థులను చేర్పిస్తున్నారని అడ్మిషన్లు లేవు అని ఉపాధ్యాయ సిబ్బంది బోర్డు పెట్టే స్థాయికి తీసుకురావడం అనేది నారా లోకేష్ తోనే సాధ్యమైందని ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు గత ప్రభుత్వం తెచ్చిన జిఓ నెం.117 కారణంగా 10లక్షలమంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని గత ప్రభుత్వ నిర్వాకం వల్ల లెర్నింగ్ అవుట్ కమ్స్ లో రాష్ట్రం వెనుకబడిందని ప్రాథమిక విద్యకు తీవ్రనష్టం కలిగించే 117 జిఓని రద్దు చేసి ప్రత్యామ్నాయంగా వన్ క్లాస్ వన్ టీచర్ మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయమన్నారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకముందు కేవలం 1398 స్కూళ్లలో మాత్రమే వన్ క్లాస్ వన్ టీచర్ ఉండగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 9620 పాఠశాలలకు పెంచడం జరిగిందని అప్పర్ ప్రైమరీ స్కూళ్లకు సంబంధించి గతంలో కేవలం 124 మాత్రమే ఉండగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 729 పాఠశాలలను అప్ గ్రేడ్ చేయడం జరిగిందన్నారు ఏపీ విద్యా వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలవబోతోందని అనడంలో ఎటువంటి సందేహం లేదని కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

**జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజా మొయిద్దీన్**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజా మొయిద్దీన్ అన్నారు. పులివెందుల పట్టణం లోని నగరిగుట్ట పట్టణ ప్రాథమిక వైద్యాశాల లో స్వస్థ నారీ స్వసక్త పరివార్ అభియాన్ లో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరం నందు ఐ ఈ సి గోడ పత్రాలను డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజా మొయిద్దీన్, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంత కుమార్, సూపర్ వైజర్ సతీష్,సీడీఎస్ మేనేజర్ వలి,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్య శిబిరం నందు అన్ని రకాల వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధులు మరియు హెచ్ ఐ వి, క్షయ, టీబీ లాంటి అంటు రోగాల పై ప్రజలకు అవగాహన కల్పించి వైద్య పరీక్షలు అనంతరం అవసరం అయిన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాజా మొయిద్దీన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలందరూ ఆరోగ్యం గా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమం లో డీపీఎం సుబ్బారెడ్డి, టీబీ, ఐసీటీసీ కౌన్సిలర్ లు భాగ్యలక్ష్మి, వెంకటసుబ్బయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్,ఏఎన్ ఎం లు,అంగన్వాడీ సిబ్బంది,ఆశా కార్యకర్తలు,సీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సుధా



**అట్లూరు, మేజర్‌న్యూస్ :** అట్లూరు మండలం కమలకూరు సర్పంచ్ చిట్టిబోయిన సుబ్బయ్య అనారోగ్య బారినపడటంతో విషయం తెలుసుకున్న బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా సోమవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ధైర్యంగా ఉండాలని పార్టీ పరంగా అండగా ఉంటామని ఆయనకు తెలిపారు అనంతరం వలస పాలెం వైసీపీ నాయకుడు ఉప్పతి రామ సుబ్బారెడ్డి ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ను ఎమ్మెల్యే వారి నివాసంలో కలిసి పరామర్శించి ఆరోగ్య విషయాల గురించి సంభాషించి ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో అట్లూరు వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పొన్నవోలు బ్రహ్మానంద రెడ్డి , మాజీ సర్పంచ్ , స్టేట్ ఇంటలెక్చువల్ ఫోరం జనరల్ సెక్రెటరీ వడ్డమాను సుబ్రహ్మణ్యేశ్వర రావు, మాజీ ఎంపీటీసీ చిట్టి బోయిన శ్రీరాములు మాజీ డీలర్ సోదినపల్లి చెంచు నాగిరెడ్డి, గంగి రెడ్డి తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు

## శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో వాసవి మాత



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణం నంద్యాల రోడ్డులో గల అమ్మవారి శాలలో సోమవారం వాసవిమాత శ్రీ రాజరాజేశ్వరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు జై భవాని జైజై భవాని అనే నామస్మరణతో వాసవి మాత ఆలయం మార్మోగింది. ఈ సందర్భంగా రాజ రాజేశ్వరి దేవి దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. మొదటి ఈ రోజు తెల్లవారుజామున 4 గంటల 30 నిమిషాలకు సుప్రభాత సేవ, 4 గంటల 40నిమిషములకు మూల వీరాట్ కు పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరము గణపతి హోమం, వాసవి మాత మూల మంత్ర హోమం, చండీ హోమం నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తండోపతండాలుగా వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## పి ఎం మోడీ విజన్ ఆఫ్ భారత్ అవార్డుకు ఎన్నిక అయిన యోగా టీచర్




**కలసపాడు మేజర్‌న్యూస్ :** 30 సంవత్సరాల నుండి స్వచ్ఛందంగా సేవ చేస్తున్నటువంటి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ టీచర్ సంఘ సేవకులు బిఎస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారికి పొద్దుటూరు కు చెందిన మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు చక్రవర్తి ఆయన సేవలను గుర్తించి పిఎం మోడీ మిషన్ విజన్ ఆఫ్ భారత్ అవార్డు 2025 కు ఎన్నిక చేయడం జరిగింది నాకు ప్రపంచం మెచ్చిన జననేత ప్రధానమంత్రి మోడీ పేరుమీద అవార్డు ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది అవార్డుకు ఎన్నిక చేసిన చక్రవర్తి కి కృతజ్ఞతలు తెలిపిన బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు అనాధ శవాలకి అంత్యక్రియలు నిర్వహించటం అందరు బాగుండాలని ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేయటం దాతల సహాయంతో సామాన్య విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించటం చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొనటం సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనటం నిరంతర సేవలో ఉండి ఆకలి అనేది ఉండకూడదన్న ఆశయం శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశయం ఆయన అడుగుజాడల్లో దేవాలయాల ఆవరణ ముందు భోజనాలు పేదల కోసం ఏర్పాటు చేయడం వృద్ధాప్యంలో జీవనం సాగించలేక అనారోగ్యంతో బాధపడుతూ రోడ్ సైడ్ యాచించే వారిని ఆశ్రమాలలో చేర్పించడం జరుగుతుందన్నారు.

## ఆధార్ సంబంధిత సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ రాముడు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కొత్త ఆర్టీసీ బస్టాండ్ ముద్దునూరు రోడ్డు మరియు మినీ సెక్రటేరియట్ నందు సెప్టెంబర్ 23 నుండి 26 తేదీ వరకు నిర్వహించు ఆధార్ సంబంధిత సేవలను ప్రజలు వినియోగించు కోవాల్సినదిగా పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఆధార్ కార్డు సభ్యులు చాలావరకు బయోమెట్రిక్ అప్డేషన్ మరియు డాక్యుమెంట్ అప్డేషన్ పెండింగ్లో ఉన్నందున ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆధార్ స్పెషల్ క్యాంప్ నిర్వహణలో భాగంగా 23వ తేదీ నుండి 26వ తేదీ వరకు పైన తెలుపబడిన సచివాలయాల యందు ఆధార్ సంబంధిత సేవలు అందుబాటులో ఉన్నందున ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు.

## పీసీ- పిఎన్డిటి యాక్ట్ పైన అనగా

### ఆడ మగ పిల్లల నిష్పత్తి సమానంగా ఉండాలి ఆరోగ్య శాఖ వైద్య అధికారులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పీసీ మరియు పిఎన్డిటి యాక్ట్ పైన మంగళవారం డాక్టర్ కాజా మౌనుద్దీన్ ఉపజిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి పులివెందుల డివిజన్ వారి ఆధ్వర్యంలో సబ్ డివిజనల్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రా ప్రేయట్ అథారిటీ / సబ్ డివిజనల్ లెవెల్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ ఉపజిల్లా వైద్యాధికారి ఆఫీసు నందు జరిగినది,ఈ కమిటీ నందు డాక్టర్ అనన్య (గైనకాలజిస్ట్) స్త్రీ వ్యాధి నిపుణురాలు మాట్లాడుతూ ఆడ మగ పిల్లల నిష్పత్తి సమానంగా ఉండాలని అలా లేని ఎడల సమాజంలోనూ రాష్ట్రంలోనూ దేశంలోనూ అసమతుల్యత ఏర్పడుతుందని గర్భవతులందరూ ఆడైనా మగైనా ఒకటేనని స్కాన్ సెంటర్లకు పోయినప్పుడు ఆడ మగ లింగ నిర్ధారణ గురించి అడగరాదని అలా అడిగిన ఎడల పిసిపి డి టి యాక్ట్ ప్రకారము శిక్షార్హులని తెలిపారు. డాక్టర్ నవీన్ మాట్లాడుతూ ప్రతినెల పులివెందల డివిజన్లోని స్కాన్ సెంటర్లను తనిఖీ చేస్తూ డెకాయ్ ఆపరేషన్ ద్వారా అనుమానిత స్కాన్ సెంటర్లను పరిశీలిస్తున్నామని తెలిపారు మరియు ఆడపిల్లల యొక్క ఆవశ్యకత వారు సాధించిన విజయాల గురించి వివరించారు డాక్టర్ ఖాజా మోహినిద్దీన్ మాట్లాడుతూ పులివెందల డివిజన్ పరిధిలోని స్కానింగ్ కేంద్రాల వైద్యులకు తగు సూచనలు సలహాలు ఇస్తున్నామని ఎప్పటికప్పుడు ఫామ్ ఎఫ్ లు ఆన్లైన్ చేసేలాగా చూస్తున్నామని తెలిపారు ఈ సమావేశంలో ఎన్జీవోస్ ఐసిడిఎస్ సూపర్వైజర్ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు పాల్గొన్నారు

## సింహాద్రిపురంలో భక్తిశ్రద్ధలతో దసరా వేడుకలు

### స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేసిన ఉభయ దారులు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రి పురం శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో సోమ వారం శరన్న వ రాత్రి దశరా బ్రహ్మోత్యవా లు వేకువ జామునే పూజాది కార్యక్రమం లతో ప్రారంభమయ్యాయి.సోమవారం మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా ఉభయధారులుగా భువనపల్లి ఆయల రెడ్డి పాపులమ్మ, రాజగోపాల్ రెడ్డి , జయ కుమారి దంపతులు .శ్రీ వారికి వారు పట్టు వస్త్రాలను సన్నాయి మేళా వాయిద్యాలతో సమర్పించారు. అనంతరం స్వామి వారికి అర్చకులు హరిప్రసాద్ శర్మ, పవన్ కుమార్ శర్మ లు పంచా మృత అభిషేకం ,అస్త్రోత్రర నామావళి , కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారు మొదటి రోజున మత్స్య అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు జయ రామిరెడ్డి, ఓబులరెడ్డి, ఉసేన్ పీరా , మహేశ్వర రెడ్డి లు మాట్లాడుతూ సాయింత్రం శ్రీ వారు గణపతి హెూమం, స్వామివారికి పల్లకి సేవ, భజనలు కోలాటం లతో సాగ నున్నది భక్తులు పెద్ద సంఖ్యలో హజరు అయి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి అనుగ్రహం పొందాలని వారు పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు వెంటనే స్పెషల్ బస్ వేయాలి

### సీఐ సీతారామరెడ్డి చొరవతో ప్రత్యేక బస్సులు ఏర్పాటు

### దినేష్ కుమార్ కడప అధ్యక్షుడు (ఏ ఐఎస్ఏ)



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల నుంచి కోమన్నూతల వెళ్లే బస్సు పరిమితి 45 సీట్ల ఉండగా విద్యార్థులు ప్రయాణిస్తున్నది 160 మంది ప్రయాణించడం జరుగుతుందని అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే పరిస్థితి ఏమిటి అని మొద్దునిద్రలో ఆర్టీసి అధికారులు ఉన్నారని ఏ ఐ ఎస్ ఏ రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు దినేష్ కుమార్ డిమాండ్ చేశారు. వాటిలో భాగంగా నియోజకవర్గం విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది.కడప జిల్లా నాయకుడు ఈ సమస్య పైన విద్యార్థి సంఘాలుగా పులివెందుల సి ఐ సీతారామ్ రెడ్డి కి తెలియచేయడం జరిగింది. అనంతరం ఆయన సానుకూలంగా స్పందించి ఈ సమస్య పైన ఆయన డిపో మేనేజర్ కి చరవాణి ద్వారా విద్యార్థులు కొమ్మన్నోతల నుండి పులివెందులకు ఉదయము సాయంకాలము పడుతున్న ఇబ్బందుల గురించి మరియు ప్రస్తుతము శ్రీ శక్తి పథకం ద్వారా మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ పథకం ద్వారా మహిళలు పెద్ద ఎత్తున ప్రయాణిస్తున్న సందర్భంగా పురుషులు విద్యార్థులు టాప్ పైకి ఎక్కి కూర్చోవడం జరుగుతుందని,ఈ రద్దీకి తగిన బస్సు సౌకర్యం లేదని, గతంలో ఉదయం సాయంత్రం స్కూల్ పిల్లల కోసం ప్రత్యేక బస్సులు ఉండేవి. ఇప్పుడు ఆ బస్సు సౌకర్యం కూడా లేదు. ఆ బస్సు సౌకర్యం రద్దు చేసారు. ఆ రద్దీకి అనుగుణంగా రద్దు చేసిన బస్సులను పున రుద్ధరించాలని పులివెందుల ఆర్టీసీ అధికారులను ఈ రూటు గ్రామ ప్రజలు కోరుతున్నట్లు డిపో మేనేజర్ కి తెలిపారు అనంతరం డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి విద్యార్థులకు ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా బస్సు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## బద్వేల్ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం లో మొదటి రోజు శ్రీ ఆదిలక్ష్మి దేవి అలంకారం.



# భూసార పరీక్షతో అధిక లాభాలు ఏడి ఏ, నరసింహారెడ్డి

**కమలాపురం మేజర్‌న్యూస్ :** రైతులు తమకున్న పొలంలో భూసార పరీక్ష చేయించుకొని అందుకు అనుగుణంగా ఎరువులను వాడుకొని మంచి లాభాలు పొందవచ్చునని ఏడిఏ నరసింహారెడ్డి తెలిపారు సోమవారం మండల పరిధిలోని గంగవరం గ్రామ పొలాలలో వరి పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని భూసార పరీక్షలు చేయించుకుంటే పంటకు అవసరమైన పోషకాలను అందించవచ్చునున్నారు ప్రతి పంటలను సూక్ష్మధాతు లోపాలు అధికంగా ఉన్నాయని వీటి నివారణకు రైతులు తగు చర్యలను చేపట్టాలని తెలియజేశారు. మినుములో సీతాఫలం తెగులు నివారణకు అనగా తెగులు వ్యాపింప చేసే పేనుబంక పురుగు నివారణకు ఎసిఫేట్ 1gr లేదా ఇమిడా క్లోప్రిడ్ 0.4 ml లేదా ఎసిటామిక్రిడ్ 0.2 ml లేదా ద యోమితాబ్జామ్ 0.2gr లీటరు నీటికి కలిపి పేనుబంక ఉధృతిని బట్టి వారం నుండి పది రోజుల వ్యవధిలో మందులను మార్చి మార్చి పిచికారి చేయాలని తెలిపారు. పైరు చుట్టూ నాలుగు వరుసలలో మొక్కజొన్న గాని లేదా జొన్న వితినట్లయితే పల్లాకు తెగులను వ్యాపింపచేయు తెల్ల దోమ ప్రక పొలాల నుండి వ్యాపించకుండా నివారించవచ్చని తెలిపారు. పొలంలో అక్కడెక్కడ జిగురు పూసిన పసుపు రంగు పల్లాలను ఉంచినట్లయితే తెల్ల దోమ ఉనికిని మరియు ఉధృతిని అంచనా వేసుకోవచ్చు తెల్లదోమ కనిపించిన వెంటనే పురుగుమందులను పిచికారి చేసినట్లయితే పల్లాకు తెగులు వారి నుండి పంటను రక్షించుకోవచ్చు అని తెలిపారు.. జింకు లోపము ఉన్నట్లయితే ఆకులు చిన్నవిగా ఉండి గుబురుగా ఉంటాయి ఆకు



ఈనెల మధ్య భాగము పసుపు రంగులో మారవచ్చునానారుఉల్లి , వరి, కంది మొదలైనా పంటల బీమా దరఖాస్తు కొరకు ఈ నెల 14వ తేదీ వరకు పొడిగించడం జరిగినదని. ఎవరైనా రైతులు ఇంకనూ బీమా చెల్లించని రైతులు ఉంటే చెల్లించుకోవాలని తెలియజేశారు , ఎన్.పి సీఐ ఇనాక్టివ్ ఉన్న రైతులు ఆక్టివ్ చేయించుకున్న తర్వాత వాళ్లకు అన్నదాత సుఖీభవ/ పీఎం కిసాన్ డబ్బులు జమ అవుతుందని పడుతుందని తెలియజేశారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి పంటలు పండించిన ప్రతి ఒక్క రైతు ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని చెప్పారు ఈ క్రాప్ బుకింగ్ అనేది చాలా ప్రమాణికమని తెలియజేశారు పంటల బీమా వర్తించాలన్న ,పంట నష్టపరిహారం చెల్లించాలన్న , పంట మద్దతు ధరలు కొనుగోలు చేయాలన్న ఈ పంట నమోదు చాలా ముఖ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఇందిరా సుదీప్ లతా కుమారి సోనీ స్వరూప ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్ లో ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు విడుదల చేయాలని

### కడప జిల్లా కేంద్రంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలల బంద్ విజయవంతం




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 6400 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ప్రైవేటు డిగ్రీ విద్యాసంస్థల యాజమాన్యాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్ కడప నగరంలో విజయవంతం అయింది.ఈ బంద్ లో పలు ప్రైవేట్ డిగ్రీ విద్యా సంస్థలు, యాజమాన్యాలు, అసోసియేషన్ నాయకులు సుబ్బారెడ్డి,శ్రీనివాసులు,సంజీవ్ రెడ్డి, విద్యార్థి యువజన సంఘాల నాయకులు అంకన్న,సుబ్బారాయుడు, జయవర్ధన్, ఓబులేసు, రవి,నాగరాజు,చంద్ర,జగన్ నాయక్,బాబులు మాట్లాడుతూ..ఎన్నికల ముందు యువగళం పాదయాత్రలో ఈ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు మాట్లాడుతూ..తామ అధికారంలోకి వస్తే పెండింగ్ లో ఉన్న అన్ని రకాల ఫీజు బకాయిలను మాఫీ చేస్తామని, ఏ ఒక్క విద్యార్థికి అన్యాయం జరగనివ్వమని అని హామీ ఇచ్చారు... కానీ నేడు మాట తప్పి దాదాపు 6400 కోట్ల ఫీజు బకాయిలు పెండింగ్లో ఉంటే, విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి కనబడలేదా అని ప్రశ్నించారు? మరొకవైపు ప్రభుత్వం “సూపర్ సిక్స్ - సూపర్ హిట్ “ సభల పేరిట కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజులను చెల్లించడంలో సవతి తల్లి ప్రేమ చూపుతుందన్నారు.. కనుక ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే విద్యార్థులకు సంబంధించిన ఫీజు బకాయిలు చెల్లించాలని, లేదంటే రాబోయే రోజుల్లో మరింత ఉద్యమంను తీవ్రతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్ర, గోపి, నవీన్,నాగూర్, పండు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం

### - ఘనంగా ప్రారంభమైన దసరా ఉత్సవాలు

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీకన్య కాపరమేశ్వరి దేవస్థానంలో వాసవిమాత శ్రీరాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం ఘనంగా దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు పోటెత్తారు. ఆలయ అర్చకులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ లు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.



## స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన్

### డాక్టర్ షేక్ రోషిణి - డాక్టర్ హేమలత




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లోని జిల్లెల్ల , చింతకుంట 2 విలేజ్ హెల్త్ కేంద్రం ల యందు స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాంను వైద్యాధికారి డాక్టర్ రోషణి, మరియు డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో స్త్రీలకు అన్నీ రకాల వైద్య సేవలు అందించారు ,స్త్రీలకు ఏ విధమైన ఆరోగ్య పరీక్షలు అవసరం అయినా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని మరియు ప్రధాన మంత్రి జన్మదిన సందర్భంగా ప్రారంభించిన ఈ పథకాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకొని, ఈ ప్రోగ్రాం ను విజయవంతం చేయాలని ఆదేశించడం జరిగినది. ఈ ప్రోగ్రాం ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు అన్ని విలేజ్ హెల్త్ క్లినిక్ లలో జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమం లో గర్భవతులు బాలింతలకు చెకప్ , వ్యాధి నిరోధక టీకాలు వేయడం , అసంక్రమిత వ్యాధుల పరీక్షలు భాగంగా రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు 18 సంవత్సరాలు పైబడిన వారికి నిర్వహించడమైనది మరియు ఆయుష్మాన్ భారత్ లో భాగంగా పి ఎం జె ఏ వై కార్డ్ ఆన్లైన్, కౌమార బాలికలకు రక్తహీనత పరీక్షలు, రుతుక్రమ పరిశుభ్రత గురించి తెలియజేయుట జరిగింది పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహారం గురించి అంగన్వాడీ సూపర్ వ్యైజర్ జి. సౌజన్య తల్లు లకు తెలియజేయుడ మైనది. ఈ కార్యక్రమంలో,ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్ ,విజయ కుమారి, శాంతకుమారి ,, సూపర్ విసర్స్ శివ గాం గరాజు, సువర్ణ, మల్లేశ్వరమ్మ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఏ ఎన్ మ్స్,ఆశా కార్య కర్తలు, అంగన్వాడీ టీచర్స్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## దీక్ష బంధన్ అలంకరణలో అమ్మవారు

**కమలాపురం మేజర్‌న్యూస్ :** దసరా ఉత్సవాలలో భాగంగా కమలాపురం అమ్మవారి శాలలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్స వాలు ఘనంగా ప్రారంభించారు సోమవారం మొదటి రోజు అమ్మవారు దీక్ష బంధన్ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు భక్తులు అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనం



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దసరా మహోత్సవాల సందర్భంగా శ్రీ బాల త్రిపుర సుందరిదేవి ఓంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ కాళీ మాత సోమవారం దువ్వూరు మండలం, పాత దువ్వూరు నందు నయారా పెట్రోలు బంకు ఎదురుగా వెలసియున్న ప్రసన్న శ్రీ కాళికామాత దేవాలయం నందు శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమైనట్లు ఆలయ నిర్వాహకులు డాక్టర్ ఏ. తిరుమలరావు, ఆలయ పూజారి రామలక్ష్మమ్మ లు తెలిపారు. మొదటిరోజు సోమవారం శ్రీ బాలత్రిపుర సుందరీదేవి అలంకారములొ భక్తులకు దర్శనం ఇచ్చారు. వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం

**దువ్వూరులో అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు ప్రారంభం**

**ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆరవేటి సుబ్బారావు**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలకేంద్రమైన దువ్వూరులో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీమరకత వాసవి కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి అని మండల ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు అరవేటి సుబ్బారావు పేర్కొన్నారు. సోమవారం తెల్లవారుజాము నుంచే ఆలయ అర్చకులు గొల్లాపిన్ని లక్ష్మీనరసింహ మూర్తిశర్మ, గొల్లాపిన్ని ఫణీంద్ర కుమార్ శర్మలు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవికి పూజలు, అమృతాభిషేకం, పాలాభిషేకం, నెయ్యఅభిషేకం, బెంగళూరు నుంచి తెప్పించిన ప్రత్యేక పూలతో శ్రీ రాజరాజేశ్వరీ దేవిని అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటిరోజు సోమవారం శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకుదర్శనమిచ్చారు. అమ్మ వారినిచూడడానికి మండల కేంద్ర మైన దువ్వూరు తోపాటుచుట్టు పక్కల గ్రామల ప్రజలు అమ్మ వారిని దర్శించుకున్నారు. మొదటి రోజు కావడంతో పెద్ద ఎత్తున ఆర్యవైశ్య మహిళలు, కమిటీ సభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులం దరికీ తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆరవేటి సుబ్బారావు తెలిపారు.

## అంకురార్పణలతో ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు

**బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో అమ్మవారు**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** సోమవారం ఉదయాస్తమాన కలశ ప్రతిష్ట, నవగ్రహ కలసారాధన, మరియు అంకురార్పణ కార్యక్రమాలతో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కాగా మొదటి రోజు అమ్మవారి శాలలో బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భారతీయ సాంప్రదాయ పండుగలో అత్యంత పవిత్రమైన పండుగగా భావించే నవరాత్రి ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత ఉండగా సోమవారం సాంప్రదాయ పద్ధతులలో ఉదయాస్తమాన విశేష పూజలలో భాగంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘం మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ప్రధానార్చకులు నవీన్ కుమార్ శర్మ మరియు ఓలమయ్య శర్మాల పర్యవేక్షణలో ఉభయదారులచే అగ్ని ప్రతిష్ట, గణపతి హెూమం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి మూల మంత్ర హెూమం కార్యక్రమాలు సాయంకాల సమయాన బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. సమస్త దేవీ మంత్రాలలో కంటే బాల మంత్రం ఎంతో గొప్పదని ప్రారంభ విద్యను అభ్యసించే వారికి మొట్టమొదట బాల మంత్రాన్ని ఉపదేశిస్తారని శ్రీ చక్రంలో మొదటి దేవత బాలాదేవి అని, బాలాదేవి అనుగ్రహంతో పొందితేనే మహా త్రిపుర సుందరీ దేవి అనుగ్రహాన్ని పొందగలుగుతారన్నది నిత్య సత్యమని భక్తులకు పూర్ణఫలం అందించే అలంకారం శ్రీ బాలాదేవి అని అమ్మవారి అలంకారం పై సంపూర్ణ విశ్లేషణగా తెలియజేశారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను వినియోగించారు.

# బద్వేల్‌లో వైభవంగా ప్రారంభమైన దసరా నవరాత్రి ఉత్సవాల వేడుకలు

**మహాలక్ష్మి దేవాలయం నుండి 102 కలిశాలతో తరలివచ్చిన మహిళలు..**

**ఆర్యవైశ్య మహిళలచే కోలాట ప్రదర్శన అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..**







**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని దసరా ఉత్సవాలలో భాగంగా సోమవారం బద్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో వైభవంగా ప్రారంభమయ్యాయి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు కనుమర్లపుటి శ్రీ రామచంద్ర వరప్రసాద్, సెక్రెటరీ ఉరిమి శ్రీనివాసులు, ట్రెజరర్ భూపాలం నాగరాజ రావు, జాయింట్ సెక్రెటరీ సగల గోవిందస్వామి, ఉపాధ్యక్షుడు మాలపాటి వెంకటేశ్వరరావు జుటూరు నాగరాజు, యాదాళ్ళ కృష్ణమూర్తి, చలపాటి రవి కుమార్, చాటకొండ సత్యనారాయణ ప్రసాద్, దరిశ సుబ్బరాజ, జాయింట్ సెక్రెటరీలు చిన్ని నరసింహ, దిండుకుర్తి సుబ్బరాయుడు, బెస్తమల్ల సునీల్ కుమార్, సగల రాధాకృష్ణమూర్తి, గుబ్బ వెంకటేశ్వర్లు, కొప్పరపు శ్రీనివాసులు, కోలపర్తి వెంకట సుబ్బారావు, తుమ్మలపెంట వెంకటసుబ్బయ్య మరియు కమిటీ సభ్యులుతో పాటు ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే వాసవి మాత అమ్మవారికి వివిధ రకాల విశేష పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారిని తెల్లవారు జాము నుండే దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ఆలయ గర్భగుడి చుట్టూ 102 ప్రదర్శనలు చేసి ఆర్యవైశ్య మహిళలు తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం పోరుమామిళ్ల రోడ్డులోని మహాలక్ష్మి దేవి ఆలయం నుంచి పూర్వపు సాంప్రదాయ పద్ధతుల ప్రకారం102 కళశాలతో పవిత్ర గంగా నది జలాన్ని నింపి వేద పండితుల మంత్రాచారాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి దేవస్థానం అధ్యక్షులు పివిఎన్ ప్రసాద్, కార్యదర్శి రమేష్ ఆర్యవైశ్య వర్తక సంఘం సభ్యులను ఆహ్వానించి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వారిని వేద పండితుల ఆశీర్వచనం లతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవస్థానము నుంచి 102 కలశాలలో పవిత్ర నవ నందుల జలాలతో పూజలు నిర్వహించిన కలిశాలను ఆర్యవైశ్య మహిళలు మంగళ వాయిద్యాలు నడుమ వాసవి నామస్మరణతో ముందుకు సాగా రు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు కోలాట ప్రదర్శన పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకుంటూ గ్రామోత్సవంగా అమ్మవారి శాలకు చేరుకున్నారు అమ్మవారు కలశాల వెంట కోలాటం తో పాటు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి అమ్మవారు కలశాలకు అడుగడుగున మహిళలు మంచినీరు వారు పోసి తమ భక్తి ని చాటుకున్నారు తెల్లవారుజాము నుండి వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి హెూమం లక్ష్మి కుబేర హెూమం రుద్ర హెూమం అక్కడికి వచ్చిన భక్తులందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవత లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, ఆ.పో.పా పాలకవర్గం అధ్యక్షులు నూకల రెడ్డయ్య, మహిళ విభాగ్ ప్రెసిడెంట్ సుధారాణి, తోపాటు కమిటీ సభ్యులు ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఆర్య మహిళలు ఆర్యవైశ్య మహిళా మండలి వారు దాతల సహకారముతో కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు అమ్మవారి ప్రసాదాలతో పాటు వారిని సత్కరించారు. పూజా అధికారి కార్యక్రమాలు అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అన్న ప్రసాద వితరణ అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప పర్యవేక్షణలో ఎస్సై జయరాం రెడ్డి సారధ్యంలో ఉత్సవాలకు అంతరాయం కలకుండా ట్రాఫిక్ ను క్లియర్ చేయడం పట్ల స్థానికులు పోలీస్ సిబ్బందిని అభినందించారు. అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు అర్బన్ ఎస్సై జయరాం రెడ్డిని అమావాస్యలకు ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆయనకు చిరు సత్కారం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకోవడం విశేషం..

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి చిన్న వెండి మకర తోరణం వితరణ



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవి నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న కీర్తిశేషులు చిన్ని శివరాం ఆయన సతీమణి చిన్ని కుమారి బద్వేల్ ఆర్యవైశ్య మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు విన్నపం మేరకు దాదాపుగా 2 లక్షల రూపాయల విలువ చేసి వెండి మకర తోరణాన్ని తయారు చేయించి నవరాత్రుల సందర్భంగా ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవత లలిత స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి ఆధ్వర్యంలో నేడు అమ్మవారి సన్నిధిలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కార్యదర్శి ఉరిమి శ్రీనివాసులకు కమిటీ సభ్యుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారి కృప కటాక్షాలతో నాడు బద్వేలు పట్టణంలో చిరు వ్యాపారం కొనసాగించే వారమని అమ్మవారి దయవల్ల ఇద్దరు కుమారులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానంలో ఉన్నారని అమ్మవారికి మొక్కు తీర్చుకునే భాగంగా నేడు దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా అభిషేకాలకు వాడుకునే వెండి వాసవి మాత విగ్రహానికి మకర తోరణం చేయించానన్నారు . అనంతరం అమ్మవారి మకర తోరణాన్ని వేద పండితుల మంత్రోత్సవాల నడుమ పూజారి కార్యక్రమం నిర్వహించి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆర్యవైశ్య మహిళా మండలి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే అమ్మవారికి వెండి మకర తోరణం చేయించినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఆర్య మహిళా మండలి ఆధ్వర్యంలో వారికి సన్మానించారు. అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు ఉపాధ్యక్షుడు మాలపాటి వెంకటేశ్వరరావు జూటూరు నాగరాజా. కొప్పరపు శ్రీనివాసులు బెస్తమల్ల సునీల్ తగల గోవిందస్వామి పలువురు కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.

## సందడిగా గ్రామ దేవతకు బిందె సేవ



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన రాజుపాళెంలో వెలసి ఉన్న గ్రామ దేవత అంకాలమ్మ దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి సోమవారం ఉదయం గంగమ్మ ఆలయం నుండి బిందెసేవ కార్యక్రమం మొదలైంది 108 మంది మహిళలు గంగాజల కలశాలతో మంగళ వాయిద్యాలు జానపద నృత్య కళాకారులతో ఎంతో కోలాహలంగా ఈ కార్యక్రమం నిర్వహించారుఎంతో భక్తి శ్రద్ధలతో తీసుకువచ్చిన గంగాజలాలను అంకాలమ్మ దేవాలయం వద్దకు తీసుకువచ్చారు అక్కడ అంకాలమ్మ తల్లి ఉత్సవ విగ్రహం మూల విరాట్ కు ఆ జలాలతో అభిషేకం చేశారు గణపతి పూజ కలశ సేవ తాత్కాలిక ప్రాణప్రతిష్ట మహిళ భక్తులచే కుంకుమార్చన తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు గ్రామదేవత అంకాలమ్మ శ్రీ రాజా రాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.

## ఆశావర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు శాంతి అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శోభన్ బాబుకు వినతిపత్రం అందించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతు ఆశా వర్కర్లను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి. పర్మినెంట్ చేయాలని అన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు భాషా కార్యకర్తలకు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుభాషిని, బాల సుబ్బమ్మ, శారద ,ఖాసింబి, నాగలక్ష్మి, శ్రీలత, పెద్దక్కలు పాల్గొన్నారు.

## 13 గంటల పని దినాలను రద్దు చేయాలని కడప కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించిన . సిఐటియు

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 8 గంటల పనిని రద్దుచేసి 13 గంటల పని దినాల చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి అతిథి సింగ్ గారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ 1886 సంవత్సరం అమెరికా చికాగో నగరంలో కార్మికులు ప్రాణాలు తెగించి పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను రద్దుచేసి 13గంటల పని దినాన్ని అమలుకు చట్టం తీసుకురావడం దుర్మార్గమని తెలిపారు. అంతేకాకుండా రాత్రి వేళల్లో మహిళలకు డ్యూటీలు వేయడం దారుణం అని తెలిపారు . ప్రస్తుతం ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మిక హక్కుల కన్నా కార్మికుల శ్రమను దోచుకుంటున్న మేనేజ్మెంట్లకు సపోర్ట్ చేయడం దారుణం అని తెలిపారు. అధికారం రాక మునుపు ఒక మాట అధికారంలోకి వచ్చి నాక మరొక మాట మాట్లాడడం




ఘోరమని తెలిపారు .కార్మికుల ద్వారా అధికారం లోకి వచ్చిన ప్రభుత్వాలు ,కార్మికులకు, ఉద్యోగులకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం చేయడం సరైనది కాదన్నారు . ఇండస్ట్రీలలో, షాపులలో 13 గంటలు పని చేయాలని సిఫారసు చేయడం సరైనది కాదన్నారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని కోరారు. లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని తెలిపారు .

# అసెంబ్లీ సమావేశాల్లో పెండింగ్‌లో వున్న 6400కోట్ల రూ. ఫీజు రియింబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలల బంద్ విజయవంతం ప్రవేట్ డిగ్రీ కళాశాలలో అసోసియేషన్ నాయకులు శ్రీహరి సుబ్బారెడ్డి, ఎస్ వి డి సి శ్రీనివాసులు, సాహిత్య సంజీవరెడ్డి ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్, పి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, ఏ ఐ ఎస్ బి జాతీయ కన్వీనర్ జయవర్ధన్ పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం అంకన్న రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 6400 కోట్ల రూపాయలకు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాపిత ఉద్యమం చేపడతామని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్, పి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, ఏ ఐ ఎస్ బి జాతీయ కన్వీనర్ జయవర్ధన్, ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ నాయక్, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం అంకన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చంద్ర హెచ్చరించారు సోమవారం కడప ఐటిఐ బాలాజీ నగర్ బ్రిడ్జి దగ్గర నుండి సంధ్యా సర్కిల్ మీదగా కోటిరెడ్డి సర్కిల్లో భారీ ఆందోళన కార్యక్రమం డిగ్రీ కళాశాల అసోసియేషన్, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 6400 కోట్ల రూ. స్కాలర్ షిప్స్, ఫీజు రియింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు, విద్యాసంస్థలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, దాని ప్రభావం విద్యార్థులపైన ఉందన్నారు. విద్యార్థులకు




సర్టిఫికెట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితి అన్నారు. ఉన్నత విద్యాలైన ఎంబిఏ, ఏంసిఏ, ఎమ్మెసి, ఏంమ్ఏ లాంటి కోర్స్ లు చదవాలంటే గత ప్రభుత్వం ఫీజు రియింబర్స్ మెంట్, స్కాలర్షిప్ షిప్స్ ఇవ్వకుండా రద్దు చేయడానికి జీ ఓ నెం. 77 ద్వారా పేద మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేశారన్నారు ఆవేదన వ్యక్తం చేశారు పెండింగ్లో ఉన్న రూ 6400 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియాంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.జీ.వో. నెం. 77 రద్దు చేసి పీజీ చదివే విద్యార్థులందరికీ ఫీజు రియాంబర్స్మెంట్ వర్తింపచేయాలి. లేనిపక్షంలో చలో విజయవాడ కార్యక్రమం చేపడతామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు

# లింగమూర్తికి ఘన నివాళి

### ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** పేద ప్రజల కోసం జీవితకాలమంతా పనిచేసిన కామ్రేడ్ లింగమూర్తి మన నుండి దూరమై ఎడాది కావస్తుందని, అయన సేవలు చిరస్మనీయమని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్య దర్శి అన్నారు. సోమవారం కుటుంబ సభ్యులు నిర్వహించిన ఎడాది కార్య క్రమంలో విశ్వనాధపురం హిందూ స్మశాన వాటికలోని లింగమూర్తి స్మారక స్థూపనికి పూలమాలవేసి రెడ్ సెల్యూట్ల నినాదాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,ప్రస్తుత కమ్యూనిస్టు తరానికి లింగమూర్తి ఆదర్శప్రాయుడని, తనకు ఊహ తెలిసింది మొదలుకొని, శ్వాస వీడేంతవరకు ఎర్రజెండా నీడలో, పేద ప్రజల హక్కుల కోసం పోరాడారని ఆయన గుర్తు చేశారు.జిల్లాలోని కమ్యూనిస్టు మొదటి తరం నాయకులలో లింగమూర్తి ఒకడని, నిరంతరం పేద ప్రజల అభివృద్ధి కోసం పరితపించాలని, 50 సంవత్సరాల కమ్యూనిస్టు సుదీర్ఘ ప్రయాణంలో తనకు నిలువ నీడ కూడా లేదని తన కాలం ముగిసేంత వరకు అద్దె ఇళ్లల్లోనే కాలం గడిపిన ఆదర్శ నాయకుడిని తెలిపారు.కార్యక్రమంలో ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి సిద్ధిరామయ్య, ఆర్ సి పి నగర కార్యదర్శి మక్బుల్ భాష, నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, చేపల సుబ్బరాయుడు, రమేష్, విజయ్ కుమార్, ముని రెడ్డి, ప్రతాపరెడ్డి, బాలరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# దసరా సెలవులలో ప్రైవేటు టీచర్లకు కూడా సెలవులు ఇవ్వాలి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ దసరా సెలవులలో ప్రైవేటు టీచర్లకు తప్పకుండా పాఠశాలలకు రావాలని ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలలు యాజ మాన్యాలు హుకుం జారీ చేస్తు న్నాయని అన్నారు. ఒకవైపు విద్యార్థులకు సెలవులు ఇవ్వ కుండా పాఠశాలలు నడుపుతుంటే మరోవైపు సెలవులు ఇచ్చినా అందులో పని చేసే టీచర్లకు వర్తించవు అని బలవంతంగా రావాలని చెబుతు న్నారన్నారు. ఒకవేళ రాకుంటే ఉద్యోగం నుండి తొలగిస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. సెలవులలో వర్క్ షాప్ పేరుతో,స్టడీ పేరుతో,పేపర్ల కరెక్షన్ పేరుతో పాఠశాలలకు రావాలని చెబుతు న్నారన్నారు. సెలవులలో అయినా కుటుంబంతో ఆనందంగా ఎక్కడికైనా వెళ్లాలి అనుకున్న వెళ్లలేని పరిస్థితి అన్నారు. చలి చాలని జీతాలతో,ఉద్యోగ భద్రత లేక ,చదువుకున్న చదువుకు సరైన ఉద్యోగం రాక ప్రైవేటు పాఠశాలలో పని చేస్తుంటే యాజమాన్యాల వేధింపులు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. కేవలం విద్యార్థులకు మాత్రమే కాదని అందులో పని చేసే టీచర్లకు,స్టాఫ్ కు కూడా సెలవులు ఇవ్వాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామని సెలవులు ఇవ్వ కుండా బలవంతంగా పాఠశాలలు నడిపితే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# వరద బాధితులకు సహాయం అందలేదు

### ఆర్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** మడువంక వరద వల్ల పర్లపాడు ఎస్సీ కాలనీ జలమయమై ఇంట్లో ఉన్న నిత్యవసర వస్తువులు తడిసిపోయి వంట సామాగ్రి కొట్టుకుపోవడం జరిగిందని ఇంతవరకు బాధితులకు సహాయం అందించలేదని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ అన్నారు సోమవారం ఎస్సీ కాలనీ ప్రజలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు వరద సమయంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మండల రెవెన్యూ అధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది అన్నారు అయితే వరద బాధితులకు ఇంతవరకు నిత్యవసర వస్తువులను అందించలేదన్నారు గత రెండు రోజులుగా నిత్యవసర వస్తువుల కోసం ఎస్సీకాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు ఈ వరదల వల్ల గడ్డివాములు కొట్టుకొని పోయి మూగజీవాలు మృత్యువాత పడ్డాయి అన్నారు వెంటనే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వరద బాధితులకు నిత్యవసర వస్తువులు ఆర్థిక సహాయం గడ్డివాములు మూగజీవాలు కోల్పోయిన కుటుంబాలకు సహాయాన్ని వెంటనే పంపిణీ చేయాలని కోరారు

# పంట నమోదు పరిశీలనలో మండల వ్యవసాయధికారి రమేష్



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని మురారిచింతల ,రామనూ తనపల్లె గ్రామాలలో పంట నమోదు పరిశీలన మండల వ్యవసాయధికారి రమేష్ మాట్లాడుతూ మండలంలో ఈ ఖరీఫ్ 2025 లో సాగు చేసిన ప్రతి పంటను సంబంధించి పంట నమోదు చేసుకోవాలని రైతులకు ఆయన వివరించారు. అలాగే మురారి చింతల రైతు సేవ కేంద్రం పరిధిలోని మురారిచింతల, గునకనపల్లె మరియు రామనూతనపల్లె గ్రామలలో జరుగుతున్న ఈ -పంట నమోదు కార్యక్రమాన్ని ఏవో, రమేష్ క్షేత్ర స్థాయిలో రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. పంట సాగు చేస్తున్నా ప్రతి రైతు కూడా రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట నమోదుకు ఈ నెల ఆఖరి వరకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. సాగు చేసిన ప్రతి రైతు కూడా రైతు సేవా కేంద్ర సిబ్బందినీ కలిసి పంట నమోదు పూర్తి చేసుకోవాలని రైతులను కోరారు.పంట నమోదు ఆధారంగానే రైతులకు పంటల భీమా, పంట నష్ట పరిహారం, వడ్డీ లేని పంట రుణాలు మొదలైన పథకాలకు అర్హులైవుతారని తెలియచేసారు. అలాగే పంట నమోదును సిబ్బంది సకాలంలో పూర్తి చేయాలని నమోదులో ఎలాంటి అవకతవకలు లేకుండా చేయాలనీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది షార్ఫుద్దిన్, ఎలీషా మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రతి జిల్లాలో లక్ష కోట్ల సేకరణకు కాంగ్రెస్

### కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదరఖాన్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు లక్ష ఓట్ల సేకరణ అన్ని జిల్లాల్లో అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తున్నట్లు రాహుల్ గాంధీ ఆశయాల మేరకు ఉద్యమ రీతిలో చేపట్టాలని మైనారిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్ ఖాన్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ భారతదేశంలో ఓట్ల దొంగలు పడ్డారని ఆరోపించారు ఇటీవల లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కర్ణాటక రాష్ట్రంలోఅలంద నియోజకవర్గంలో నిజమైన ఓట్లను ఎలా తొలగించారని దుయ్యబట్టారు ఓట్ల దొంగతనం ప్రక్రియను వివరించారు ప్రజాస్వామ్యాన్ని భారతీయ జనతా పార్టీ తుడిచిపెట్టిందని ఆరోపించారు కాంగ్రెస్ వేణు అంతా ఏకమై బిజెపి కూటమి ప్రభుత్వాలు చేస్తున్న దుశ్చర్యలను అడ్డుకోవాలని అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్ ఖాన్ వివరించారు

## వైభవంగా నాగేంద్ర స్వామి జీర్ణోద్ధరణ కార్యక్రమం



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని శివాలపల్లె గ్రామంలో నాగేంద్ర స్వామి నాగుల విగ్రహాలకు వేద పండితులు జీర్ణోదరణ కార్యక్రమ పూజలు ఘనంగా నిర్వహించారు.వేద పండితులు ప్రశాంత్ శర్మ మంత్రోచ్చరణల మధ్య జీర్ణోదరణ వైభవంగా నిర్వహించారు. కలశపూజ,మహా యజ్ఞం పూజలు నిర్వహించిన అనంతరం విగ్రహాలను బయటికి తీసి తిరిగి అదే స్థానంలో ప్రతిష్టించడం జరిగింది.గ్రామంలో రామాలయం ప్రక్కన వేప చెట్టు కింద గ్రామ దోష నివారణలో భాగంగా నాగేంద్ర స్వామీ నాగులు విగ్రహాలు పూర్వికులు ప్రతిష్టించి ప్రజలు పూజించేవారు. కాలక్రమేనా గ్రామ అభివృద్ధిలో భాగంగా రోడ్లు ఎత్తు కావడంతో విగ్రహాలు సగానికి పైగా పూడిపోయాయి.విగ్రహాలను తీసి తిరిగి అదే స్థానంలో ప్రతిష్ట చేయాలనే సంకల్పంతో గ్రామ ప్రజలు సోమవారం ఉదయం వేద పండితుల చేతుల మీదుగా నాగుల విగ్రహాలకు జీర్ణోధరణ పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శివాల పల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం హాజరైన వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గర్భవతులకు బాల సంజీవిని కిట్లు పంపిణీ




**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని శివాలపల్లిలోని విలేజ్ హెల్త్ క్లినిక్ లో స్వస్త్ నారి,సెశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా ఐసీడీస్ సూపెర్వైజర్ గురమ్మ ఆధ్వర్యంలో 8వ రాష్ట్రీయ పోషన్ మాసంలో భాగంగా గర్బవతులకు బాల సంజీవిని కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఈసీసీఇ పూర్వ భాల్యారంభ విద్య య్నొక్క ప్రాముఖ్యత గురించి 0-3సం పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు.ముఖ్యంగా పోషక ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను,గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అంతేకాకుండా సోమవారం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య శిభిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు సుబ్బరామయ్య, రెబకా,ఎంపిహెచ్ సి బాబులమ్మ, అంగన్వాడి వర్కర్లు రెడ్డెమ్మ,సరోజ,సుబ్బరత్నమ్మ, కళావతి,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి,తల్లులు పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో వైభవంగా శ్రీ గాయత్రి మహా యజ్ఞలు



**చెన్నూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని శివాలపల్లిలో జింకల వంక ఒడ్డున వెలసిన శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో కడప జిల్లా శ్రీ గాయత్రి పరివార్ సభ్యులతో త్రికుండియ గాయత్రి మహా యజ్ఞాలు సాంప్రదాయ వస్త్ర ధరణతో వచ్చిన దంపతుల చేతులు మీదుగా గాయత్రి పరివార్ సభ్యులు మహా యజ్ఞలు నిర్వహించారు.ఈ సందర్భంగా సోమవారం ఉదయం స్వామివారికి అభిషేకం చేసి పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.యజ్ఞం కార్యక్రమానికి శివాలపల్లి గ్రామ ప్రజలతో పాటు వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామినీ దర్శించు కున్నారు.భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు పొట్టి పాటి ప్రతాప్ రెడ్డి అన్నసంతర్పణ నిర్వహించారు.

# రక్తదానము చేయడం అంటే మరో ప్రాణికి పునర్జన్మ ఇచ్చినట్టే

### బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి - జిల్లా పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు..



బద్వేల్, మేజర్‌న్యూస్ : రక్తదానము చేయడం అంటే మరో ప్రాణికి పునర్జన్మ ఇచ్చినట్టేబిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి జిల్లా పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడి గారి 75వ జన్మ దినోత్సవం పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నా సేవ పక్షోత్సవాలలో భాగంగా బద్వేల్ బీజేపీ కార్యాలయం లో సోమవారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమైనది. రాష్ట్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదానం చేస్తాం పలువురు ప్రాణాలు కాపాడుదాం అనే నినాదంతో బిజెపి నాయకులు కోరగా వారి పిలుపు మేరకుఈ కార్యక్రంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసిన యువకులకు బిజెపి నాయకులు వారికి పండ్లు స్వీట్లు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. యువత చెడు మార్గంలో ప్రయాణిస్తున్నారని ఆహ్వానం తొలగించేందుకు రక్తదానం చేయాలని పిలుపునివ్వగా స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు వారికి బిజెపి పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి , జిల్లా పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు గారు మరియు బిజెపి నాయకులు కందుల మురళీమోహన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.అదేవిధంగా ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ నాయుడు,బిజేవైఎం డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ అశోక్ కుమార్ రెడ్డి గారు , జిల్లా ఉపాధ్యక్షులు రామసుబ్బారెడ్డి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కాకర్ల రవిచంద్ర రెడ్డి గారు, బద్వేల్ అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, కోకన్వీనర్పుండరి, బద్వేల్ పట్టణ అధ్యక్షులు ధర్మసేట్టి వెంకటసుబ్బయ్య,రూరల్ మండల అధ్యక్షులు నాగిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, పవన్, అట్లూరు మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, పోరుమామిళ్ల మండల అధ్యక్షులు నాగేంద్ర, సీనియర్ నాయకులు, సుధాకర్ రెడ్డి, ప్రసాద్, వెంకటేశ్వర్ రెడ్డి, రమణాచారి, రామయ్య, వీరలక్ష్మి, తిరుపతి రెడ్డి, గురుశేఖర్, తిరుపాల్, బొమ్మన రామ సుబ్బయ్య, నాగేంద్ర, వెంకటేష్ ,బాల కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి ,విష్ణు రెడ్డి, సుభాన్, బాబు దినేష్, ఇర్ఫాన్ ,శేఖర్, నరసింహ ,రాయుడు ,దేవి వరప్రసాద్ ,లోకేష్ ,బన్నీ, గొడుగు నూరు కృష్ణ ,మధు సూదన్ రెడ్డి ,శివ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## గణతంత్ర దినోత్సవ ప్రి పరేడ్ శిబిరాల ఎంపికలు




**పెండ్లిమర్రి, వైవియు. మేజర్‌న్యూస్:** వైవియు ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో వెస్ట్ జోన్ ప్రీబిరిపబ్లిక్ డే క్యాంపులో పాల్గొనేందుకు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో వలంటీర్ల ఎంపిక నిర్వహించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగిన ఎంపికలకు అన్నమయ్య వైఎస్సార్ కడప జిల్లా నుండి వందమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హాజరయ్యారు. వారికి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి విద్యార్థుల ఎత్తు, కొలత, పరుగు, కవాతు ప్రదర్శన, సాధారణ జ్ఞానం, సాంస్కృతిక కార్య కలాపాల లో పరీక్షించి మూల్యాంకనం చేశారు. వీరిలో ముగ్గురిని ప్రీ రిపబ్లిక్ డే క్యాంపునకు ఎంపిక చేశారు.. ఈ ఎంపిక ప్రక్రియలో ఎన్ ఎస్ ఎస్ రీజినల్ డైరెక్టర్ కార్యాలయ యువజన అధికారి డాక్టర్ సయ్యద్, వై. వి. యు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటరామిరెడ్డి ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ కే.శ్రీనివాసరావు, డాక్టర్ కే.లలిత, డాక్టర్ వెంకటరమణ మార్గదర్శకం వహించారు.



బద్వేల్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం సోమవారం రోజున అలంకారం విశ్వమాతా దేవి అలంకారములో దర్శనమిచ్చిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు

# కార్మికుల పైన కక్షగా పని గంటలు పెంచడం దుర్మార్గం

### బ్రిటీష్ కాలమునాటి చట్టాలను నాలుగు కార్మిక కోడ్ లుగా చేయడం దుర్మార్గం
### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్.భైరవ ప్రసాద్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలో ఎమ్మార్వో కారణం వద్ద139 సంవత్సరాల సుదీర్ఘమైనటు వంటి కార్మిక హక్కులైనటువంటి 8 గంటల పని దినాలను కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీ అసెంబ్లీలో 13 గంటలకు పెంచడాన్ని సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తాసిల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ .భైరవ ప్రసాద్ మాట్లాడుతూ 'మా నిరసనలు ధ్వనించకుండా మీరు మా గొంతులు నులిమేస్తున్నారనీ, కానీ మా శ్రామిక వర్గం మౌనం అంతకు మించిన శక్తిగా మారి, మిమ్మల్ని ఎదిరించే రోజు తప్పక వస్తుంది'వారన్నారు చికాగో ఉద్యమ నేత ఆగస్ట్ స్పైస్ తనను ఉరి తీయబోయే ముందు కూడా అంటాడని. వారి పోరాటం, ప్రాణత్యాగం - ప్రపంచానికి 8గంటల పని సాధించిపెట్టి దాదాపు 139 సంవత్సరాలు. ఆ పోరాట స్ఫూర్తికి, కార్మికుల హక్కులకు నేడు దేశంలో, రాష్ట్రంలో విఘాతం కలిగే పరిస్థితి తలెత్తింది. అనీ వారన్నారు 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిందిఅనీ మేమేం తక్కువ కాదన్నట్టుగా రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం 13గంటల పని విధానం అమలుకు బిల్లు ఆమోదించిందిఅనీ, మహిళలకు వెసులుబాటుగా వున్న నిబంధనలను రద్దుచేసి, రాత్రి షిఫ్టుల్లో పనిచేసేందుకు సమ్మతించిందిఅనీ, వారానికి 70 గంటలు పనిచేయాలన్న ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వంటి కార్పొరేట్ల పలుకులు, కార్మిక హక్కులకు మరణశాసనం రాస్తున్నాయి. ఇవాల్టి కార్మికుల దుస్థితిని, పాలకుల నిరంకుశ పోకడలను గమనిస్తే%ొ% మళ్లీ మేడే ఆవిర్భావం నాటి పరిస్థితులు పునరావృతం కానున్నాయా? అంటే%ొ% అవుననే సమాధానం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సాక్షిగా రుజువైంది. ప్రస్తుతం అమల్లో వున్న 8గంటల పని విధానాన్ని 13 గంటలకు పెంచారు. ఫ్యాక్టరీల చట్టం 1948ని రాష్ట్రానికి వర్తించేలా సవరణలు చేసే బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. పనిలోపనిగా రాత్రి షిఫ్టుల్లో మహిళలతోనూ పని చేయించుకునేందుకు వీలుగా చట్టంలో సవరణలు చేసేశారు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో బీటెక్ రవి భేటీ



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** వైజాగ్ ఎయిర్‌పోర్ట్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ - పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి భేటీ అయ్యారు. వాటిలో భాగంగా సోమవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కనబడటంతో, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ పరస్పరం పలకరించుకుని, రాష్ట్ర రాజకీయ పరిణామాలపై సౌజన్యంగా చర్చించుకున్నారు. అనంతరం బీటెక్ రవి సతీమణి లతా రెడ్డి జడ్పిటిసి ఎన్నికలలో విజయాన్ని సాధించినందుకు అభినందనలు తెలుపుతూ పులివెందుల రాజకీయ విషయాల గురించి పలు విషయాలను చర్చించుకున్నారు.

## జీవనోపాధికై స్థలం మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఆర్థికపరంగా నిరుపేదనైన తనకు జీవనోపాధి కోసం అర ఎకరా స్థలం మంజూరు చేయాలని చింతకొమ్మదిన్నె మండలం భగత్ సింగ్ నగర్ కు షేక్ నూర్ అహ్మద్ సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తాను జీవనోపాధి కోసం ఎముకలు, తోలు ఎండబెట్టి విక్రయించే వ్యాపారం చేయాలని సంకల్పించినట్లు తెలిపారు. ఎముకలు, తోలు ఎండబెట్టే ఈ పని జనావాస ప్రాంతములో చేయుట సాధ్యం కాదన్నారు. ఎందుకంటే దీని వలన దుర్వాసన వచ్చే అవకాశముందని చెప్పారు. కనుక ఇది పట్టణానికి బయట జరగవలసిన అవసరం ఉందన్నారు. తాను ఎంపిక చేసిన స్థలం పట్టణానికి అనగా కొలుములపల్లె గ్రామ పొలములోని డంపింగ్ యార్డు సమీపంలో ఉందన్నారు. ఈ కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగదని తెలిపారు. తన పేరుతో ఇప్పటివరకు ప్రభుత్వము నుండి ఎటువంటి స్థలం కేటాయించబడలేదన్నారు. తాను నిరుపేదవాడను, నిజమైన అర్హుడను సదరు విషయమై తమరు విచారించగలరని విన్నవిస్తున్నాను. చింతకొమ్మదిన్నె మండలంలోని కొలుములపల్లె గ్రామానికి సంబంధించిన సర్వే నెంబర్ 756లో విస్తీర్ణం య. 339.02 సెంట్లు భూమి ఉందన్నారు. ఇందులో తమరు నాకు నిర్ధారించిన చోట అర్ధ ఎకర స్థలాన్ని కేటాయించ వలసిందిగా తమరిని కోరుతున్నానని తెలిపారు. ఈ స్థలం మంజూరు చేసిన యెడల నా కుటుంబముతో పాటుగా 10 మందికి జీవనోపాధి కల్పించుటకు వీలు పడుతుందన్నారు.

## దొమ్మర కులస్తులను బలిజ కులంలో చేర్చడం సరికాదు

### ఆర్డీఓకు శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘ నాయకులు వినతి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** దొమ్మర కులస్తులను గిరి బలజలుగా మార్చి బలిజ కులంలో చేర్చడం సరికాదని శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం పట్టణ అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ పేర్కొన్నారు, సోమవారం పట్టణంలోని స్థానిక ఆర్డీఓ కార్యాలయానికి బలిజ సంఘం నాయకులు, పెద్దలతో కలిసి ఆయన ఆర్డీఓ చిన్నయ్యకు వినతి పత్రం అందజేశారు. అనంతరం దేవర కమిటీ, బలిజ సంఘం సీనియర్ నాయకులు యార్వ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 1793 వెంటనే రద్దు చేయాలని, దొమ్మర కులస్తులను పేరు మార్చి గిరి బలిజలుగా గుర్తిస్తున్నట్లు జీఓను ఇవ్వడంతో బలిజ కులస్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. ఇలాంటి దుర్మార్గమైన చర్యహేయమైందన్నారు. వెంటనే జీవో నెంబర్1793ను బలిజ కులస్తులందరూ వ్యతిరేకిస్తున్నారని. వెంటనే జీఓను రద్దు చేయకపోతే బలిజ కులస్తులకు చెందిన కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో పెద్ద ఎత్తున ర్యాలీలు. నిరసనలు, ధర్నాలు, ఉద్యమాలు చేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘ ప్రధాన కార్యదర్శి రాచనేని ఆంజనేయులు. మాజీ అధ్యక్షుడు సోషాల వీరా, నాయకులు కడియాల లక్ష్మీనారాయణ,. కొంగనపల్లె మురళి, తోటంశెట్టి హరి, సుబ్బరాయుడు, సర్వేశ్వరుడు, సాగర్ బాబు. శ్రీపతి చక్రవర్తి, హరీష్, రామ్మోహన్, అంబకపల్లె బాబు, తదితరులు పాల్గొన్నారు.

## జేపసి ఇచ్చిన పిలుపులో విద్యుత్ కార్మికుల శాంతియుత ర్యాలీ



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలైనా కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి సమాన పనికి సమాన వేతనం కల్పించాలి పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలి కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్లో ఉన్న పి.ఆర్.సి అరియర్స్ వెంటనే చెల్లించాలి సుమారు 23 డిమాండ్లపై రాష్ట్ర విద్యుత్ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు కడప విద్యుత్ భవన్ నుండి కలెక్టరేట్ వరకు శాంతి ర్యాలీ జరుగును అనంతరం జిల్లా కలెక్టర్ గారికి మెమొరండం ఇవ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో విద్యుత్ జేఏసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రామలింగారెడ్డి కడప జిల్లా విద్యుత్ జేఏసీ చైర్మన్ బర్నబాస్ జిల్లా కన్వీనర్ ఎం.వి చలపతి జిల్లా జేఏసీ నాయకులు బ్రహ్మానంద రెడ్డి సత్యనారాయణ శర్మ పురుషోత్తం సుధాకర్ ఫయాజ్ బేగ్ మురళి మోహన్ యాకోబు నాగరాజు రమేష్ రెడ్డి నాగ శేషారెడ్డి కడప జిల్లాలోని అన్ని డివిజన్లకు సంబంధించిన విద్యుత్ ఉద్యోగులు భారీగా ఈ శాంతి ర్యాలీలో పాల్గొనడం జరిగింది.

## శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి వారికి పూజా సామాగ్రి అందజేత



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** దసరా నవరాత్రుల పండుగ సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల మొదటి రోజు పూజ కార్యక్రమానికి దేవాలయం నిర్మించినప్పటినుండి దేవాలయ కమిటీ వారు బ్యాండు మేళాలతో వచ్చి ఏపీ మాజీ మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంటి నుండి పూజాసామాగ్రి తీసుకెళ్లడం ఆనవా యితీగా మారింది. ఇందులో భాగంగా దేవాలయ కమిటీతో కలిసి కృష్ణమ్మ కుమారుడు మాజీ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, దేశా య్ డాక్టర్ మార్కారెడ్డి మాజీ జెడ్పిటిసి శారదమ్మ మరియు కుటుంబ సభ్యుల తో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి గుడిలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఆ తర్వాత ఆలయకమిటీ అధ్యక్షులు చాటుకొండు సుబ్రహ్మణ్యం శ్రేష్టి (రత్న). ఉపాధ్యక్షులు విశ్వనాధుల వెంకటేశ్వర్లు, పిచ్చయ్య , జనార్ధన శ్రేష్టి సెక్రటరీ పొట్టి వెంకటేశ్వర్లు ట్రెజరర్, కమిటీ సభ్యులు దేశాయ్ డాక్టర్ మార్కారెడ్డి, శారదమ్మ మరియు పోతిరెడ్డి నాగార్జున రెడ్డిలకు సన్మానం చేశారు.

## బాలమ్మ సత్రములో పేదలకు అన్నదానం

### కందుల మేరమ్మ మొదటి వర్ధంతి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని గిరి నగర్ కు చెందిన కందుల మేరమ్మ ఒకటవ వర్ధంతి సందర్భంగా బాలమ్మ సత్రంలో వారి కుమారుడు శేషం సూర్య మరియు తమ్ముడు కందుల జార్జి, పెద్ద మనవరాలు కందుల నిస్సి మనవళ్లు కందుల మనవరాలు గురుతారక్, గురు రేవంత్‌ల ఆధ్వర్యంలో అందరికీ అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. దేవుడు ఆమెకు నిత్య విశ్రాంతి దయచేయాలని కుటుంబ సభ్యులు మొదటి సంవత్సర వర్ధంతి తెలియజేస్తూ అందరూ కూడా ఆమె దీవెనలు పొందే విధంగా బాగుండాలని కోరారు. కుటుంబ సభ్యులు ఆ దేవా దేవుని దీవెనలు ఆశీర్వాదాలు పొందాలని మరణించిన కందుల మేరమ్మ,కందుల లీలమ్మ ఆత్మకు నిత్య విశ్రాంతిని దయచేయాలని ఇలాంటి దేవుని ఆశీర్వాదాలు ఉండాలని ఆకాంక్షించారు. కందుల మేరమ్మ ఆత్మకు నిత్య విశ్రాంతి దేవుడు కలగజేయాలని కోరారు.

## నేడు' కీర్తి' పురస్కారం అందుకోనున్న లోకనాథం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** విద్యాశాఖ అధికారిగా పదవీ విరమణ చేసి 60 సంవత్సరాల తర్వాత పద్యం పై మక్కువ పెంచుకొని గర్భ, బంధ కవిత్వాలను రాస్తున్న' విద్యాతపస్వి' మామిళ్ళ వెంకట రంగయ్య గారి లోకనాథం, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు వారు ప్రతిష్టాత్మకంగా ఇచ్చే 'కీర్తి' పురస్కారాన్ని ఈనెల 23వ తేదీ హైదరాబాదులో స్వీకరించడం అభినందనీయమని ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఎం.వి.లోకనాథం కీర్తి పురస్కారం అందుకుంటున్న సందర్భంగా వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం, సనాతన ధర్మ సామూహిక ప్రార్థనా దేవాలయాల సంస్థ (వ్యవస్థాపకులు కాల్వ సోమకళానాథరెడ్డి) సంయుక్త ఆధ్వర్యంలో సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఘనంగా సత్కరించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ శతకాలు, పద్య కావ్యాలు దాదాపు 50 కి పైగా రాసిన లోకనాథం ఒంటిమిట్ట కోదండ రాముని పైన భక్తితో శ్రీ ఒంటిమిట్ట కోదండ రామస్వామి చరిత్ర, శ్రీ కోదండ రామ శతకం, శ్రీరామచంద్ర శతకం, శ్రీ లోకనాథ రామాయణం మొదలైన గ్రంథాలు వెలువరించడం ఆయనకు శ్రీరాముని పై ఉన్న అపారమైన భక్తికి నిదర్శనమన్నారు. సోమ కళానాథరెడ్డి ప్రసంగిస్తూ మా సంస్థకు చైర్మన్ గా ఉన్న లోకనాథం ఆధ్యాత్మిక,సాహిత్య రంగాలకు చేసిన కృషిని గుర్తించి ఒక విశ్వవిద్యాలయం' కీర్తి 'పురస్కారాన్ని అందజేయడం గర్వకారణమన్నారు. సత్కార గ్రహీత లోకనాథం మాట్లాడుతూ నేను విద్యాశాఖలో అధికారిగా ఉన్నప్పుడు విద్యార్థుల మేధో వికాసానికి అనేక కార్యక్రమాలు చేపట్టానని, వారి విజ్ఞానానికి సంబంధించిన గ్రంథాలను రాసి అప్పటి ప్రభుత్వం ద్వారానే ప్రచురింపజేశానని తెలిపారు. అమెరికాలో ఎన్నో పర్యాయాలు తెలుగు విద్యార్థులకు మన మాతృభాష మహోన్నత వైభవాన్ని చాటి చెప్పానని వివరించారు. కార్యక్రమంలో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, కార్యవర్గ సభ్యులు డాక్టర్ జీవి సాయి, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, కోడూరు సుమన శ్రీ,సనాతన ధర్మ సామూహిక ప్రార్థనా దేవాలయాల సంస్థ వైస్ చైర్మన్ పసుపులేటి శంకర్, దిలీప్ కుమార్ జైన్, గొరిగ వెంకటేశ్వర్లు, ఈశ్వర రెడ్డి,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కోటి రెడ్డి కళాశాలలో "మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమం



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులలో సామాజిక అవగాహన పెంచడం, సాంకేతిక ముప్పులపై చైతన్యం కల్పించడం అనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఇంగ్లీష్ శాఖ నిర్వహించింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం బాషా అధ్యక్షత వహించగా, విశిష్ట అతిథిగా ఏ. మధుమల్లేశ్వర రెడ్డి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సైబర్ క్రైమ్, కడప పాల్గొన్నారు. మధుమల్లేశ్వర రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, నేటి కాలంలో సైబర్ నేరాలు అత్యంత వేగంగా పెరుగుతున్నాయని హెచ్చరించారు. "సాధారణ ఫోన్ కాల్స్ నుండి ఇంటర్నెట్ బ్యాంకింగ్ వరకు ప్రతి దశలోనూ ముప్పు ఉంది. ఒక అనుమానాస్పద లింక్ క్లిక్ చేస్తే లేదా తెలియని వ్యక్తితో వ్యక్తిగత సమాచారం పంచుకుంటే జీవితాంతం సమస్యలు తలెత్తవచ్చు" అని అన్నారు. సైబర్ నేరస్థుల ఉచ్చు నుంచి బయటపడే మార్గాలను వివరించి, విద్యార్థులు డిజిటల్ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం బాషా మాట్లాడుతూ, విద్య అనేది పుస్తకాలకే పరిమితం కాకుండా ఆధునిక సమస్యలపై దారి చూపే శక్తి కలిగి ఉండాలని చెప్పారు. "విద్యార్థులు టెక్నాలజీని జ్ఞానార్జనకు మాత్రమే ఉపయోగించాలి. వ్యక్తిగత డేటా రక్షణ, సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలుఇవి ప్రతి ఒక్కరి బాధ్యత" అని సూచించారు. ఇతర అధ్యాపకులు కూడా సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు హెచ్చరికలు ఇచ్చారు. సుజాత సోషల్ మీడియా వేదికలు మిత్రత్వం కోసం కాదు, జాగ్రత్తలతో భవిష్యత్తు కోసం వాడాలి" అన్నారు. డాక్టర్ కె.వి. రమణ "ఫిషింగ్, ఓటిపి మోసాలుఇవన్నీ ఒక సెకండ్ నిర్లక్ష్యం వలననే జరుగుతాయి. జాగ్రత్తే రక్షణ" అన్నారు. డాక్టర్ బి. కేశవరెడ్డి "సైబర్ నేరాలు ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు కూడా చేరాయి. ఎవరూ మినహాయింపు కారని గుర్తుంచుకోండి" అన్నారు. జి.పి. ఆశాలత మహిళలు, యువత ఎక్కువగా సైబర్ మోసాలకు గురవుతున్నారు. తెలియని వ్యక్తులతో సమాచారం పంచుకోవడం చాలా ప్రమాదకరం అని సూచించారు. అజ్మతుల్లా పాస్‌వర్డ్ రక్షణ, సురక్షిత యాప్‌ల వినియోగం వంటి చిన్న చర్యలు పెద్ద నేరాలను అడ్డుకుంటాయి అని స్పష్టం చేశారు.

# మేరి సుశీల దేవి మృతి

**ప్రస్తుత బిషప్ దంపతుల నివాళి – కడప సెంట్రల్ చర్చ్‌లో ఘన వీడ్కోలు – పాస్టర్లు, సంఘ సభ్యుల శ్రద్ధాంజలి**



**కడప, మేజర్‌న్యూస్ :** కీర్తిశేషులు మాజీ బిషప్ ఏసు వరప్రసాద్ బాబు సతీమణి మేరీ సుశీల దేవి అకాల మృతి చెందడం క్రైస్తవ సం ఘంలో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది, వారు ఎన్నో సంవత్సరాలపాటు సేవలందించి రిటైర్మెంట్‌కి వెళ్లినప్పటికీ సంఘానికి మార్గదర్శకులుగా నిలిచారు, వారి భౌతికకాయానికి కడప సెంట్రల్ చర్చ్ ప్రాంగణంలో ఘన నివాళులు అర్పించబడిన కార్యక్రమంలో ప్రస్తుత బిషప్ పి ఐజాక్ వరప్ర సాద్ ఆయన సతీమణి భారతి పాల్గొన్నారు, వారు మాజీ బిషప్ దంపతుల సేవలను స్మరిస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు, ఈ కార్యక్రమంలో రాయలసీమకు చెందిన పలు మండలాల నుండి వచ్చిన పాస్టర్లు, రిటైర్డ్ పాస్టర్లు, సంఘ సభ్యులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొని కన్నీటి నివాళులు అర్పించారు..

# శ్రీ దీక్షాబంధనీ దేవి అలంకారంలో అంకాలమ్మ




**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణ పరిధి నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ అంకాలమ్మ దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీ దీక్షాబంధనీ దేవి అలంకారంలో అంకాలమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఆధ్వర్యంలో ఉదయాస్తవాన అంకాలమ్మ తల్లికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన కుంకుమార్చన పట్టు వస్త్రాలంకరణ తదితర పూజ కైకరియాల అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులు మొదటిరోజు అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం దీక్షాబంధనీ దేవి అలంకారంలో అంకాలమ్మ దర్శనమివ్వగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దీవెనలు పొందడం జరుగుతుందని, ప్రతిరోజు అమ్మవారు కుక్కకు అలంకారంలో భక్తులకు దర్శనమిస్తుందని, జరగనున్న ఉత్సవాల రోజుల్లో భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎండోమెంట్ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాచమల్లును కలిసిన వైసీపీ స్టేట్ యస్.సి సెల్ జాయింట్ సెక్రటరీ గుర్రం లావణ్య దంపతులు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని సోమవారం స్థానిక దొరసానిపల్లె లోని ఆయన నివాసంలో వైసీపీ స్టేట్ యస్.సి సెల్ జాయింట్ సెక్రటరీ గుర్రం లావణ్య దంపతులు కలిశారు. మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ యస్.సి సెల్ జాయింట్ సెక్రటరీగా లావణ్య ఎన్నికకు అన్ని విధాలా సహకరించిన ఆయనకు గుర్రం లావణ్య దంపతులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ పదవిని సమర్థవంతంగా నిర్వహిస్తానని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ యస్.సి సెల్ జాయింట్ సెక్రటరీ గుర్రం లావణ్య తెలిపారు.

# సీనియార్టీ ఉన్న మమ్మల్ని పట్టించుకోకపోవడం దుర్మార్గం

**పుత్తాను కలిసిన కడప నియోజకవర్గ సీనియర్ టిడిపి నాయకులు**

కమలాపురం, మేజర్‌న్యూస్: కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి గెలుపు కోసం కృషిచేసిన అవేమీ పట్టనట్లు సీనియర్ టిడిపి నాయకులను పక్కన పెట్టడం దుర్మార్గమని సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మురళి, కొండాసుబ్బయ్య, మహిళా నేతలు, యువకులు. ఆవేదన వ్యక్తం చేశారు సోమవారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డిని కడప నియోజవర్గ టిడిపి సీనియర్ నాయకులు కలిశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి పార్టీ కోసం కష్టపడిన మమ్మల్ని పట్టించుకోవడం లేదన్నారు వారి వద్దకు వెళ్లి ప్రశ్నిస్తే కేసులు పెట్టి పోలీసులతో బెదిరింపులకు గురి చేస్తుందనారు. మా సమస్యలని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లండి అంటూ పుత్తాను వేడుకు విన్నవించుకొని పుత్తాకు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మిమ్మల్ని కోరుకుంటున్నాం అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి మా సమస్యలు పరిష్కరించెందుకు సీఎం చంద్ర బాబు నాయుడును లోకేష్ బాబును కలిసే విధంగా అవకాశం వచ్చే విధంగా కృషి చేయాలని ఆయనతో తెలిపారు. ఈ సందర్భంగా కుత్తా మాట్లాడుతూ మరో నియోజకవర్గం సమస్యలపై జోక్యం చేసుకోలేని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మీ సమస్యలు అధిష్టానం దృష్టికి మాత్రమే తీసుకెళ్లగలనని సీఎం చంద్రబాబు నాయుడు లోకేష్ ను కలిసే విధంగా ప్రయత్నాలు చేస్తానని ఆయన వారితో తెలిపారు.

# మహర్షి విద్యా మందిర్ ట్రస్ట్ స్థలం కొనుగోలు చేస్తే ప్రజలకు ప్రయోజనం వుండదు

**వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక బొల్లవరంలో ఉన్న మహర్షి విద్యా మందిర్ ట్రస్ట్ స్థలం కొనుగోలు చేస్తే ప్రజలకు ప్రయోజనం వుండదని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాదరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బొల్లవరంలోని మహర్షి విద్యా మందిర్ స్థలం వివాదంలో తనపై ఆరోపణలు చేస్తూ టిడిపి నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేయడాన్ని ఆయన అభ్యంతర వ్యక్తం చేశాడు. వాస్తావంగా ఆ స్థలం వివాదంలో తనకు గాని తన కుటుంబ సభ్యులకు కానీ ఎలాంటి సంబంధం లేదని గత వైసిపి ప్రభుత్వం లో తానే మహర్షి విద్యా మందిర్ స్థలం ఆక్రమణదారులకు రిజిస్ట్రేషన్ కాకుండా స్థానిక రిజిస్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన సంగతి ఆయన గుర్తు చేశారు. వివరాల్లోకి వెళితే బొల్లవరంకు చెందిన కందుల నరసింహారెడ్డి కు సంబంధించిన ఒక ఎకరా 15 సెంట్లు స్థలాన్ని 1978లో మహర్షి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మహర్షి ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ ఇంటెలిజెన్సీ రిషికేష్ ఉత్తరప్రదేశ్ వారికి ప్రజల సేవార్థం ఉపయోగించాలన్న నిబంధనలతో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఆ స్థలం ప్లాట్లుగా వేసి విక్రయించే క్రమంలో ప్రజలు ఎవరూ మోసపోకుండా ఆ స్థలాన్ని కొనుగోలు చేయవద్దని స్థలం కొనుగోలు చేస్తే నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ప్రజలకు సూచించారు. ఇదే స్థలంలో తిరిగి పాఠశాలలు నిర్మించి విద్యార్థులకు విద్యను అందించాలని తాను కోర్టులో పిల్ (ప్రజా ప్రయోజనాల వాజ్యం) వేస్తున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ స్థలం ఎవరు కాజేయయడానికి వీలూ లేదన్నారు. కావున ప్రజలు గమనించి మార్చి విద్యా మందిర్ స్థలాన్ని కొనుగోలు చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ సహాయ కార్యదర్శి కౌన్సిలర్ గుర్రం లావణ్య మండల వైసిపి బీసీ సెల్ అధ్యక్షులు నల్లదేసి జంగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు దంపతులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** దసరా శరన్నవరాత్రుల ప్రారంభోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవి మత్కన్యకాపరమేశ్వరి ఆలయం (అమ్మవారిశాల)లో అమ్మవారిని దర్శించు కున్న వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి సతీసమేతంగా ప్రత్యేక పూజా కారక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిశాల దసరా ఉత్సవ కమిటీ సభ్యులు బుశెట్టి రామ్మోహన్, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్ర, ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం వాసవీ మాత చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు వై.యస్.ఆర్. సి.పి పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు మార్తల ఓబుళరెడ్డి, 28వ వార్డు కౌన్సిలర్ పాతకోట ముని వంశీధర్ రెడ్డి, నియోజకవర్గ పంచాయితీ రాజ్ విభాగం అధ్యక్షులు అన్నపురెడ్డి శేఖర్ రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులు ఎద్దుల లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రచార విభాగం అ ధ్యక్షులు దేసు రామ్మోహన్, సోషల్ మీడియా అధ్యక్షులు మన్సూర్ పాల్గొన్నారు.

# ఆధార్ నమోదు కేంద్రం సద్వినియోగం చేసుకోండి ఎంపీడీవో

చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : చింతకొమ్మదిన్నె మండలంలో ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయబడుతున్నట్లు మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుండి 26వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు మండలంలోని ఇప్పెంట, కోలుములపల్లె, చింతకొమ్మదిన్నె గ్రామ సచివాలయాలలో ఆధార్ నమోదు కేంద్రాలు పనిచే యనున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. సెప్టెంబర్ 23: కొలుములపల్లె గ్రామ సచివాలయం, సెప్టెంబర్ 24: ఇప్పెంట–1 గ్రామ సచివాలయం, సెప్టెంబర్ 25 – 26: చింతకొమ్మదిన్నె గ్రామ సచివాలయం. ఈ కేంద్రాల్లో ఆధార్ కొత్త నమోదు, మొబైల్ నంబర్, చిరునామా, ఫోటో, వయసు తదితర వివరాల సవరణలు చేసుకోవచ్చని ఎంపీడీవో తెలిపారు. అవసరమైన దరఖాస్తు పత్రాలు, గుర్తింపు మరియు చిరునామా పత్రాలను వెంట తీసుకురా వాలని ప్రజలకు సూచించారు.ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కుని ఆధార్ నమోదు లేదా సవరణలు చేసుకోవాలని ఎంపీడీవో కోరారు

# సంజీవరాయుని పేట దగ్గర రోడ్డు ప్రమాదం

**లింగారెడ్డి పల్లె గ్రామస్తులుగా గుర్తింపు**



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం లింగారెడ్డి పల్లె గ్రామానికి సంబంధించిన వెంకటసుబ్బయ్య మరియు భార్య కుమారుడు నాగేంద్ర కుటుంబ సభ్యులు కలిసి గిద్దలూరు బైక్ మీద వెళ్తుండగా గిద్దలూరు మండలం సంజీరావుపేట సమీపంలో బొలెరో వాహనం, బైకు ఎదురెదురుగా ఢీకొని బైక్ పై ఉన్న లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి వెంటనే అంబులెన్స్‌లో నంద్యాల ఆసుపత్రికి తరలించారు. వెంకటసుబ్బయ్యకు కాళ్లు ఇరిగాయి గాయాలు అయ్యాయని కుమారుడు నాగేంద్ర కోమాలో ఉన్నాడని స్థానిక కుటుంబ గ్రామస్తులు తెలిపారు. గిద్దలూరు నుండి పోరుమామిల్ల వైపు గా బోలెరో వాహనాన్ని ఎదురుగా వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీ కొనడం జరిగిందని స్థానికులు తెలిపారు. బోలెరో వాహనం కలసపాడు మండలం బ్రాహ్మనపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా సమాచారం. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ

**తహశీల్దార్ మనోహర్ రెడ్డి**



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** మండలంలోని 23 చౌక దుకాణాల ద్వారా కొత్త స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తహశీల్దార్ మనోహర్ రెడ్డి తెలిపారు మండలానికి 9536 కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్డులను చౌక దుకాణాల డీలర్ల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు గోపాయ పల్లె గ్రామంలో వెల్లాల దేవస్థానం మాజీ చైర్మన్ సుంకు గారి రామ సుబ్బారెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు అదేవిధంగా మిగతా చౌక దుకాణాల ద్వారా ఈ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది

# చెన్నకేశవస్వామి ఆలయంలో ఆదిలక్ష్మి దేవి అలంకారం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** దసరా ఉత్సవాలలో భాగంగా స్థానిక పాత మార్కెట్ లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో సోమవారం నుండి అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు ప్రారంభమవ్వగా ఈ ఉత్సవాలలో భాగంగా తొలి రోజు ఉదయం ఆలయంలో ప్రత్యేక హెూమాలు, పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి ఆదిలక్ష్మి దేవి అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా తొలి రోజు సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఆదిలక్ష్మి దేవి అలంకారాన్ని, ఆలయ మూలవి రాట్టులను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.